# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 బుధవారం 19 ఫిబ్రవరి 2025 DIGITAL EDITION




# విమాన కంపెనీల నిలువు దోపిడి

ప్రజా గొంతుక డెస్క్ మహాకుంభమేళా డిమాండ్‌ను ఆసరగా చేసుకోని విమానయాన కంపెనీలు యాత్రికుల జేబుకు చిల్లులు పెడుతోన్నాయి.సాధారణ రోజుల్లో రూ. 5000 నుంచి రూ.10,000 లోపు ఉండే ఛార్జీలను ఏకంగా రూ.30వేలకు చేర్చాయి. అడ్డగోలుగా ఛార్జీలు పెంచి.. యాత్రికులను నిలువు దోపిడి చేయడంపై కేంద్రానికి ఫిర్యాదులు అందుతున్నాయి. మహా కుంభమేళా ఈ నెల 26న శివరాత్రితో ముగియనుంది. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్ వస్తోన్నారు. విమాన మార్గంలోనూ పెద్ద సంఖ్యలోనే తరలివస్తున్నారు. ఇందుకోసం విమానయాన కంపెనీలు ప్రత్యేక విమానాలు నడుపుతున్నాయి. గత రెండు రోజులుగా ప్రయాగ్‌రాజ్ విమానాశ్రయం నుంచి నడిచే విమానాల సంఖ్య 100 మార్క్‌ను దాటింది. స్పైస్‌జెట్, ఎయిర్ ఇండియా, ఇండిగో తదితర విమానయాన సంస్థలు ఈ నెల చివరి వరకు విమానాలను నడిపేందుకు షెడ్యూల్ చేశాయి. ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు తాజాగా రూ.13వేలకు తక్కువ కాకుండా ధర ఉండగా.. కొన్ని తేదీల్లో రూ.20వేలకుపైగా వసూలు చేస్తోన్నాయి. హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఏకంగా రూ.28వేల నుంచి రూ.32వేలు, ప్రయాగ్‌రాజ్ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో రూ.33వేల వరకు విమాన ఛార్జీలు వసూలు చేస్తోన్నాయి.

# ఎవ్వరినీ వదిలిపెట్టం

ప్రజా గొంతుక డెస్క్ కూటమి నేతలకు కొందరూ పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా విజయవాడలోని జిల్లా జైలులో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.వల్లభనేని వంశీని తప్పుడు కేసులో ఇరికించారని తెలిపారు. పోలీసులు టీడీపీ నేతలకు కాకుండా టోపీ పై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టండి. టీడీపీ నేతలకు సెల్యూట్ కొట్టి, వారు చెప్పినట్టు చేసి అన్యాయం చేస్తే.. మాత్రం బాగోదు. రేపు మళ్లీ అధికారంలోకి వస్తాం.వంశీని అరెస్ట్ చేసి సీఐ అన్నాడట.. రిటైర్డ్ అయ్యాక సప్త సముద్రంలో ఉన్నా కూడా అన్యాయం చేసిన అధికారులందరి బట్టలు ఊడదీసి నిలబెడతాం అన్నారు. ఎవ్వరినీ వదిలిపెట్టం. రిటైర్డ్ అయినా.. సప్త సముద్రాల అవతల ఉన్నా తీసుకొస్తామని వార్నింగ్ ఇచ్చారు. అన్యాయం చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. పారిశ్రామికవేత్తలను, రాజకీయ నేతలు వీళ్లే బెదిరిస్తారు. ప్రజాస్వామ్యం కూలిపోతుందనడానికి ఇదే నిదర్శనం. పిడుగురాళ్ల, పాలకొండ, తుని మున్సిపాలిటీలలో టీడీపీ రాజకీయం చేస్తోంది.



# మహిళలకు అందుబాటులోకి క్యాన్సర్ టీకా

ప్రజా గొంతుక డెస్క్ మహిళల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న క్యాన్సర్లను ఎదుర్కొనేందుకు ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి వస్తుందని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడించారు.టీకా వేసుకొనేందుకు 9 నుంచి 16 ఏళ్ల లోపు వయసు ఉన్న బాలికలు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. ఈ టీకాపై పరిశోధనలు దాదాపు పూర్తి కావొచ్చాయని.. ట్రయల్స్ కొనసాగుతున్నాయన్నారు. మంగళవారం ఆయన ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.





# ఏటీఎం కార్డులా రేషన్ కార్డు..?

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పంపిణీ చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.దీంతో కొత్త కార్డులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ముందుగా జిల్లాకు లక్ష కార్డులు చొప్పున పంపిణీ చేయనున్నారు. కొత్తగా రూపొందించి రేషన్ కార్డులు ఏటీఎం కార్డు మాదిరిగా ఉండబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. రేవంత్ రెడ్డి ఫొటోతో ఈ కార్డులు వస్తాయని అంటున్నారు. ఈ కార్డులు చాలా స్మార్ట్గా ఉంటుందని దానిపై ఓ క్యూఆర్ కోడ్ కూడా ముద్రిస్తారు. ఈ క్యూఆర్ కోడ్ వల్ల ఆ కార్డు వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని అంటున్నారు.




# మహాశివరాత్రి కి స్పెషల్ బస్సులు..

ప్రజా గొంతుక డెస్క్ మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు తెలంగాణ ఆర్టీసీ చర్యలు చేపట్టింది. తెలంగాణ నుంచి ప్రముఖ దేవాలయాలకు వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది.మంగళవారం మంత్రి అధికారిక నివాస గృహంలో మహా శివరాత్రి సందర్భంగతా ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాట్లపై అధికారులతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.



# 14 నెలల్లో 35 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలల్లో, ప్రజల సొమ్ముతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 35 సార్లు ఢిల్లీ వెళ్లారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.మంగళవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మాడ్గుల రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన చేపట్టిన రైతు దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 10 శాతం మందికి కూడా రైతుబంధు వేయలేదని , రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎకరానికి 17,500 కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్తగారి నియోజకవర్గమైన కల్వకుర్తిలో కూడా మహిళలకు తులం బంగారం అందలేదని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు 600 కోట్లు మంజూరు చేయలేక, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సర్పంచుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని విమర్శించారు.



# ఇంద్రహిల్స్ నూతనఅధ్యక్షుడిగా వెంకట్‌నాయక్ ఎన్నిక

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్‌కూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఇంద్రహిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వెంకట నాయక్ ఎన్నికయ్యారు.శ్యామ్ రావు విజిల్ గుర్తుతో వెంకట్ నాయక్ పులి గుర్తులతో పోటీలో నిలబడగా కాలనీ వార్డు కార్యాలయం లో ఉత్కంటభరితంగా జరిగిన ఎన్నికల్లో 445 ఓట్లు పోల్ అవగా చెల్లని 3 ఓట్లు తీసేయగా 147 ఓట్లు విజిల్ గుర్తుకు రాగ 296 ఓట్లు పులి గుర్తుకు రావడంతో వెంకట్ నాయక్ 149 ఓట్ల అధిక్యం తో గెలుపొందారు.అనంతరం అయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో కాలనీ ప్రజలు ఎన్నికల్లో ఓట్లు గెలిపించినందుకు తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.భాధ్యతాయుతంగా కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలియజేసారు.



# ఓం నమః శివాయ భక్త మహాశయులకు తెలియజేయునది ఏమనగా:

ప్రజా గొంతుక రిపోర్ టర్ నక్కల శ్రీనివాసరావు :26:02:2025న మహాశివరాత్రి సందర్భంగాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పాత రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చింతల బయ్యారం గ్రామంలో వెలసియున్న (కాకతీయుల కాలం నాటి )శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును. కావున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మరియు ఆలయ అభివృద్ధి కొరకు దాతలు విరాళాలు ఇచ్చి శివపార్వతుల ఆశీస్సులు పొందగలరని మనవి. ముఖ్య గమనిక:-మహా అన్నదాన కార్యక్రమం కలదు కావున అన్నదాన కార్యక్రమానికి బియ్యం, కూరగాయలు, ఇతర సామాగ్రి ఇచ్చేవారు ఆలయ కమిటీని సంప్రదించగలరు. ఇట్లు, ఆలయ కమిటీ చింతల బయ్యారం????





# ఇటిక్యాల(టు)-శాంతినగర్ బీటీరోడ్డు, నిర్మాణంగురించి....

### సంపత్,కుమార్,నుకలిసినకాంగ్రెస్,పార్టీనాయకులు...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లాస్టాఫ్,రిపోర్టర్,జోగులాంబ గద్వాల. ఆలంపూర్,నియోజకవర్గంలోనిఇటిక్యాలనుండి శాంతినగర్,వరకు గల బీటీరోడ్డుపూర్తిగా,దెబ్బతిన్న(గుంతలమయంగా)ఉండి ప్రయాణం చేయడానికి,ప్రయాణికులకు తీవ్రఇబ్బందిఉన్ననేపథ్యంలో,అట్టిరోడ్డుకుమరమ్మతులుచేయాలని,మరియుబుడ్డారెడ్డిపల్లెనుండి ,రామాపురంగ్రామంవరకునూతనబీటిరోడ్డునునిర్మించాలనికోరుతూ,మంగళవారంగద్వాలలో నివారికార్యాలయంలోఅలంపూర్,మాజీఎమ్మెల్యే,ఏఐసీసీకార్యదర్శి,చత్తీస్గడ్‌రాష్ట్రకాంగ్రెస్‌పార్టీఇంచార్జిఎస్.ఏ.సంపత్,కుమార్,నుకలిసి,వినతిపత్రంఅందజేసినకాంగ్రెస్,పార్టీనాయకులుఇట్టి, విషయంపై,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ సానుకూలంగా స్పందించి, ఆర్ అండ్ బి డి ఈనిచరవాణిలోసంప్రదించి త్వరలో ఈ రోడ్లను పూర్తిచేయాలని సూచించారు.ఇట్టివిషయంపై డిఇ స్పందిస్తూ, త్వరలోనేరోడ్డుకు,సంబంధించిఎస్టిమేషన్‌పంపిస్తామని,సానుకూలంగా స్పందించినట్లు మాజీ ఎమ్మెల్యే సంపత్ తెలిపారని కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యూస్ టుడే కు తెలియజేశారు.ఈ,కార్యక్రమంలోఇటిక్యాల మండలం మైనార్టీ అధ్యక్షుడు ఎండి అల్ల బకాష్,చాగాపురంగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ బాషా, ఉపాధ్యక్షుడు,స్వాములు, గొల్ల వెంకట స్వామి కాజా హెచ్ స్వాములు మరియు బుడ్డారెడ్డి పల్లె ఫోటోగ్రాఫర్ తిరుమలేష్ తదితరులుపాల్గొన్నారు



# ఏసీబీ వలలో అటవీశాఖ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మట్టిని తోలుకోవడానికి లంచం కోసం కక్కుర్తిపడిన ఇద్దరు అధికారులు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డారు. భద్రాద్రి కొత్తగూడెంలో మంగళవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందు మండలం కొమరారం అటవీశాఖ రేంజ్ అధికారి ఉదయ్ కిరణ్, బీట్ ఆఫీసర్ హిరాలాల్ రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రహదారి నిమిత్తం అటవీ భూమి నుంచి మట్టిని తోలుకునేందుకు గుత్తేదారు నుంచి రు.30 వేలు డిమాండ్ చేశారు.ఇంతకుముందే రూ.20వేలు లంచంగా ఇచ్చినట్లు సమాచారం.మళ్లీ గ్రావెల్ తీస్తుండగా అటవిశాఖ సిబ్బందిని పంపించి జేసీబీని, ట్రాక్టర్ ను పట్టుకున్నారు.జేసీబీ, ట్రాక్టర్ ను విడిచి పెట్టేందుకు రూ.15000 లంచం తీసుకున్నట్లుగా సమాచారం. అయినప్పటికీ మళ్లీ గ్రావెల్ తోలుకునేందుకు రూ.50 వేలు డిమాండ్ చేయగా రూ.30,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు.దీంతో గుత్తేదారు ఏసీబీని ఆశ్రయించడంతో మంగళవారం ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



# దుండిగల్‌ప్రజలకు అండగా ఉంటా కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్‌కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు తనతో కలిసి వారి సమస్యలను వివరించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు..బిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారు.దుండిగల్ గ్రామ ప్రజలు,రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..దుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు..ఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లి.. మీ సమస్యను పరిష్కరిస్తానన్నారు..ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ ఎంపీటీసీ బండారి మహేష్ మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున చెల్కల్ లక్ష్మణ్ పిట్లా సత్యనారాయణ మరియు నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్ దొంతి మహేశ్ ముదిరాజ్ తలారి రాజకుమార్ ముదిరాజ్ కావాలి శశి కుమార్ పండగ శ్రీశైలం ముదిరాజ్ చినంగి మల్లేష్ ఉప్పరి కృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేటకు కేటాయించిన గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలను జడ్చర్ల నుంచి అచ్చంపేటకు తీసుకురావాలి. అచ్చంపేట గిరిజన సేవా సంఘం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేటకు కేటాయించిన గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలను జడ్చర్ల నుంచి అచ్చంపేటకు తీసుకురావాలని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణని అచ్చంపేట గిరిజన సేవా సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.ఆ సంఘం నాయకులు డా వంశీకృష్ణతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా గిరిజన ఆదివాసీ విద్యార్థుల విద్య కోసం 2017 సంవత్సరంలో 22 గిరిజన డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగింది.తత్ఫలితంగా జిల్లాకు ప్రభుత్వం ఒక గిరిజన పురుషుల డిగ్రీ కళాశాలను కేటాయించటం జరిగింది. నాగర్ కర్నూలు జిల్లాలో గిరిజన డిగ్రీ కళాశాలను ప్రారంభించడానికి ప్రధాన కారణం ఇక్కడ ఎక్కువ సంఖ్యలో గిరిజన సామాజిక వర్గానికి చెందిన లంబాడీ,చెంచు,ఎరుకల విద్యార్థులు ఉండటమే.ఇందులో బాగంగా కళాశాలని అచ్చంపేటలో 2017 ఆగస్టులో ప్రారంభించటం జరిగింది. ఈ పరిసర ప్రాంతాల్లో గిరిజన ఆదివాసీ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటం వలన గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యా అభివృద్ధి చెందోదనే ఉద్దేశంతో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కళాశాలను 2019 సంవత్సరంలో జడ్చర్లకు తరలించడానికి ముఖ్య పాత్ర పోషించారని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజనవర్గంలో ఉన్నటువంటి గిరిజనలకు విద్యా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తా అదే విధంగా గిరిజన డిగ్రీ పురుషుల కళాశాలతో పాటుగా మన్ననూర్ నుంచి మొయినాబాద్ లో తరలించిన సి.ఓ.వి కళాశాలను కూడా అచ్చంపేట నియోజనవర్గానికి తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. ఛత్రునాయక్,గిరిజన యువజన సంఘం అధ్యక్షులు నరసింహనాయక్, గౌరవ అధ్యక్షులు జాను నాయక్,ప్రధాన కార్యదర్శి,వినోద్ నాయక్,శ్రీనివాస్ నాయక్,శక్రు,బలరాం,దశరథం,భరత్, రమేష్,శివ,రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలువైభవంగా నిర్వహించాలి

ప్రజా గొంతుక మేడ్చల్-మల్కాజిగిరిమేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర గుట్ట లో జరిగిబోయే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని రామలింగేశ్వరస్వామి దర్శనానికి ఆన్లైన్ వెబ్సైట్ ప్రారంభించిన మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి . మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి క్షేత్రం) శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని ఈ విషయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయంలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని సూచించారు. మహాశివరాత్రితో పాటు అంతకు ముందు తర్వాత రోజుల్లో సైతం భక్తులు ఎక్కువగానే వస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది సైతం ఎక్కువ మందికి స్వామి వారి దర్శనం కలిగేలా





చూడాల్సిందిగా సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వృద్దులకు, దివ్యాంగుల కోసం ఆటోలను అందుబాటులో ఉంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది,మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారీకేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో మున్సిపాలిటి అధికారు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అలాగే గుట్ట కింద ఉన్నచెరువు దగ్గర గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. అత్యవసర విభాగాలైన పోలీసు, ట్రాఫిక్, విద్యుత్తు, ఫైర్, మెడికల్, శానిటేషన్ విభాగాలలో మూడు షిఫ్టులలో విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ వెబ్సైట్నుఅదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, పోలీసు, విద్యా, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణకై అహర్నిశలు సేవ చేస్తూ హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) షేక్ షాకీర్ :హాలియా ఫిబ్రవరి:18

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ శివాలయం మెట్ల వద్ద కొందరు తరచుగా స్నానాలు చేస్తూ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోతున్నారు, ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా రక్షణకై రక్షకభటులు హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి,ఐడి పార్టీ శ్రవణ్ బృందం పోలీస్ సిబ్బంది హాలియా బ్రిడ్జ్ కి ఇరువైపుల నీళ్లలో తేలియాడే ప్లాస్టిక్ తాళ్ళను ఏర్పాటు చేశారు.ప్రమాదవశాత్తు నీళ్లలో పడ్డకూడా తాళ్ళ సహాయం తో తాళ్ళను పట్టుకొని బయటికి రావడానికి ఈ తాళ్ళు ఎంతో సహాయపడతాయి ప్రాణాలు రక్షించుకోవచ్చు,ఈ తాళ్లను ఏర్పాటు చేసిన హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డికి, మరియు ఐడి పార్టీ శ్రవణ్, మరియు పోలీస్ సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# రాముని చెరువు అభివృద్ధి సుందరీ కరణ పనులను వెంటనే చేపట్టాలని

మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన వాకర్స్ అసోసియేషన్.
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో



మంగళవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు గతంలో మూడున్నర కోట్ల నిధులతో తేదీ.25.4.2022 రోజున ప్రారంభించిన రాముని చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి పనులు గత సంవత్సరము నుండి అర్ధాంతరంగా నిలిచిపోయిన రాముని చెరువు సుందరీ కరణ పనులను వెంటనే చేపట్టి విధంగా కాంట్రాక్టర్ దక్కించుకున్న గుత్తేదారుకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ విజయ్ కుమార్ కు వివరించినారు రాముని చెరువులో దుర్గంధ పూరిత వాసన వెదజల్లుతున్న మురుగు నీటిని బయట ఎత్తిపోయాలని, చెరువులోని మట్టిని కూడిక తీయాలని తదితర రాముని చెరువు కట్ట పైన వాకర్ సభ్యులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని కార్యదర్శి పూదారి నర్సయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి %ా%. రాధాకృష్ణ సలహాదారులు కార్యవర్గ సభ్యులు జి. సత్యనారాయణమూర్తి టి. పర్వతాలు యాదవ్ ఎం రాముదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.

ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి18)ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు.. మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన సంజీవ్ కుమార్ (25) ఉపాధి నిమిత్తం రాష్ట్రనికి వచ్చి మొదటగా కామారెడ్డి జిల్లాలో గప్ చుప్ బండిని నిర్వహించేవాడు.ఆ సమయంలో అక్కడ ఉన్న శ్రీలత అనే అమ్మాయితో పరిచయం ఏర్పడి ఇద్దరు కలిసి వివాహం చేసుకున్నారు.గత కొన్ని నెలలుగా మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో గప్ చుప్ బండిని నిర్వహిస్తున్నాడు.కొన్ని రోజుల నుండి మద్యానికి బానిసగా మారాడు.ఎంత చెప్పినా వినకపోవడంతో భార్య కామారెడ్డి జిల్లాలోని పుట్టింటికి వెళ్ళిపోయింది.ఈ క్రమంలో మద్యానికి బానిసై మనస్తాపం చెంది సోమవారం రాత్రి సమయంలో అద్దె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# భర్తనుహత్య చేసిన భార్య...

ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి18)అల్లుడితో కలిసి భర్తను ఓ భార్య హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని బాచారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య(45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈనెల 15న పొలం వద్ద కింద పడగా కాలుకు, నడుముకు గాయమైంది.నడవలేని స్థితిలో ఉన్న అతను ఏ పని చేయలేదని ఆస్పత్రికి డబ్బులు ఖర్చు అవుతాయని భావించిన భార్య శివమ్మ, అల్లుడు రమేష్ లతో కలిసి ఆదివారం అర్ధరాత్రి సమయంలో టవల్ తో గొంతుకు ఉరి బిగించి ఉరి వేసి హత్య చేశారు.సహజంగా మరణించాడని బంధువులకు నమ్మబలికించారు.బంధువులుగ్రామస్థులు ఇంటి వద్దకు వచ్చి అనుమానం వచ్చి ఆశయ్యా గొంతు వద్ద చూడగా కమిలిన గాయం కనిపించింది.అంత్యక్రియలు చేయకుండా అలాగే వారిని నిలదీయడంతో అసలు విషయం బయటపడింది.రాత్రి సమయంలో పోలీసులకు విషయం తెలుపడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.







# స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం వి.వి.ఆర్ గార్డెన్లో ట్రినిటీ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసినటువంటి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.01(ఫస్ట్) మరియు 2(సెకండ్) విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్ శ్రీమతి ఉజ్జిని మంజుల, యానాల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి18, కొండమల్లేపల్లి.

తేదీ 18.02.2025 ఈరోజు ఉదయం 5గంటలకు నమ్మదగిన సమాచారం ఏమనగా చెన్నారం గ్రామం కొండమల్లేపల్లి మండలం వద్ద నుండి ఇలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకలోడుతో ట్రాక్టర్లు వస్తున్నాయన్న సమాచారం మేరకు సిబ్బందితో యుక్తముగా అక్కడికి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని విచారించగా డ్రైవర్ల పేర్లు ముంతా నగేష్ మరియు ఆగులో తిరుపతయ్య అని తెలిపి ముదిగొండ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని పట్టుబడి చేసి అట్టి రెండు ట్రాక్టర్లతో తోయుక్తముగా పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నది మరియు ఎలాంటి అనుమతి లేకుండా ఎవ్వరూ అయిన అక్రమంగా ఇసుక రవాణా చేసినచో వారిపైన చట్టపైన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించినైనది.

ఇట్లు ఎం రామ్మూర్తి, ఎస్సై కొండమల్లేపల్లి



# రోబోతో సీఎం రేవంత్ ముచ్చట్లు.. 'షీల్డ్2025'సదస్సులోఆసక్తికరసన్నివేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నేటి నుంచి రెండు రోజుల పాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో 'షీల్డ్ కాంక్లేవ్-2025' సదస్సు నిర్వహిస్తున్నారు.సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించే ఆవిష్కరణలపై కాంక్లేవ్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్, సైబర్ ఫ్యూజన్ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. సీఎంతో పాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అయితే, ఈ కార్యక్రమంలో ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. కాంక్లేవ్‌లో ఏర్పాటు చేసిన రోబోతో సీఎం రేవంత్ రెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా రోబోకు సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు షేక్‌హ్యాండ్ ఇచ్చారు. ఇక అధికారులతో రోబో వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలపడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.. అని తెలిపారు. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను అభినందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది.. అని వివరించారు. తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మార్చాలి.. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం..అని పిలుపునిచ్చారు.

# ఏకగ్రీవ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 38వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్

మంగళవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో క్యాతనపల్లి పంచాయతీ మొట్టమొదటి ఏకగ్రీవ సర్పంచి బద్రి వెంకటయ్య పటేల్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని వారి మనవడు బద్రి సంతోష్ కుమార్ ఆద్వర్యంలో పట్టణ ఎస్.ఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు చేతుల మీదుగా విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూక్యాతనపల్లి గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడు మొట్టమొదటి ఏక గ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 1958 నుండి 1971 వరకు 13 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించారని వారి జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థినుల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గవర్నమెంట్ స్కూలులో చదువుకుంటున్న పిల్లలందరికి ప్యాడ్లు, పెన్నులు అందజేయడం చాలా సంతోషకరమని విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత కనపరచి ఇంకా మరెన్నో విజయాలు సాధించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని చదువుతున్న పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ య్నెక్క కార్యక్రమంలో అమరవాది గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



# సబ్బుబిళ్ల మీద శివాజీ చిత్రం వేసిన రామకోటి రామరాజు

హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు శివాజీ
అతని శౌర్యం, ధైర్యం ప్రతి భారతీయునికి ఆదర్శం

ఛత్రపతి శివాజీ జయంతిని సందర్బంగా సబ్బుబిళ్ల మీద శివాజీ చిత్రాన్ని చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్బంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి భారతీయుని గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోన మహానుభావుడు ఛత్రపతి శివాజీ అన్నారు. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు, ఓటమి ఎరుగని ధీరుడు అన్నాడు. దైవభక్తికి మహిళల పట్ల ఆకుంటిత భావం కల్గిన వారు. మరాఠ సామ్రాజ్య స్థాపకులు శివాజీ అన్నారు.






# విద్యార్థులకు వేమన ఆధ్యాత్మిక పద్యాల పుస్తకాల అందజేత...



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 18 ఫిబ్రవరి 2025.

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో లో చదువుతున్న విద్యార్థులకు వేమన ఆధ్యాత్మిక పుస్తకాలను మంగళవారం అందజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ముదురు పద్మ అనే ఉపాధ్యాయురాలు అందించిన పుస్తకాలను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండెం కరుణాకర్ రెడ్డి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జన్మదిన వేడుకలు

మేడిపల్లి మండలం



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషను బంజారా సేవా సంఘం అధ్యక్షులు 21వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ధనావత్ ధర్మ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సద్గురు సంతు సేవ లాల్ మహారాజ్ 286 జన్మదిన వేడుకలు 15 ఫిబ్రవరి 2025 నా ఘనంగా నిర్వహించి ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు భోగి బండ పూజా కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి జిల్లా ఎలిగొండ మండలం మార్కెట్ చైర్మన్ భూక్య దేవ్ సౌత్ భీమ్ నాయక్ పాల్గొన్నారు .వారికి అధ్యక్షులు ధర్మానాయక్ శాలువాతో సన్మానించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి బానోత్ మాన్సింగ్ నాయక్, వైస్ ప్రెసిడెంలు కేతవాత్ జయరాం, నాయక్ కొర్ర సీతారాం, నాయక్ . ఉపాధ్యక్షుడు. కోశాధి అధికారి జె జేతీయా నాయక్ , కె .సంతోష్ నాయక్ అదనపు కార్యదర్శి జే రాజేందర్ నాయక్,ప్రచార కార్యదర్శి , అజ్మీర రఘు నాయక్. కోఆర్డినేషన్ కార్యదర్శి పత్లాత్ హతి రామ్ నాయక్. ముఖ్య సలహాదారులు. భూక్య డాక్టర్ రాజరత్నం , బానోత్ శంకర్ నాయక్ , కేతావత్ %ణతీ%. తుకారాం. ఆమగోత్ రామకోటి నాయక్ .రాత్లావత్ మున్ని శ్వరరావు నాయక్, బంజారా సేవా సభ్యులు మూడవత్ రవీందర్ నాయక్, సభవత్ హన్మంతు నాయక్ , దేవీలల్ నాయక్ చుట్టుపక్కల కాలనీలు బంజారా సేవా సభ్యులు భారీ ఎత్తున పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగినది

# తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కుల జనగణన లో రిసర్వే లో బీసీ ప్రజలందరూ పాల్గొనాలి.

బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డేపల్లి మనోహర్. ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




మంగళవారం బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కుల జనగణను ఈ రాష్ట్రంలో చేయడం జరిగింది. కుల జనగణలో బీసీ ప్రజలు ఆశించిన మేరకు తమ ఫలితాలను ప్రకటించలేదని బిసి సంఘాలు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయగా , కుల జనగణ సర్వేలో కూడా 96.4% ప్రజలే పాల్గొన్నారని, ప్రభుత్వము ఈ కుల జనగణలో పాల్గొనని 3.6% ప్రజల కోసం ఈనెల 16 తారీకు నుండి 26 వరకు కుల జనగణలో పాల్గొని మిగతా ప్రజలందరి కోసము రీ సర్వే చేయడం జరుగుతుంది కావున బీసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సర్వేలో మన బీసీల అసలైన సంఖ్యను నిరూపించాల్సిందిగా, అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే తర్వాత ఈ మొత్తం జరిగిన కుల జనగణన సర్వే పైన బీసీ మేధావులు మరియు, వివిధ రంగాలలో ఉన్న మేధావులతోనూ మొత్తం సర్వే పైన రీ సర్వే చేసి అసలు ఎక్కడ లోపం జరిగిందో దాన్ని సరి చేయాల్సిందిగా బీసీ జేఏసీ కోరడం జరుగుతుంది. అదేవిధంగా మొత్తం రీ సర్వే చేసిన తర్వాత ప్రజలందరికీ ఈ తెలంగాణ రాష్ట్రంలో తమ కులాలవారీగా మొత్తం జనాభా ను ప్రకటించి బహిర్గత పరిచాలని బీసీ జేఏసీ కోరడమైనది. అదేవిధంగా ఈ రీ సర్వే తర్వాత స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్తో పాటు విద్యా,ఉద్యోగ రంగాలలో,ఉపాధి రంగాలలో కూడా 42% తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ప్రకటించాలని దానిపైన చట్టబద్ధత కల్పించాలని బీసీ జేఏసీ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు గజ్జల్లి వెంకటయ్య, జిల్లా బీసీ జేఏసీ నాయకులు అర్కాల ఓదేలు, బీసీ జేఏసీ చెన్నూరు ఇంచార్జి ఆడపు గణేష్, జైపూరు జేఏసీ గౌరవాధ్యక్షులు ఇజ్జగిరి సమ్మయ్య, జైపూర్ మండల అధ్యక్షులు వేముల మల్లేష్, బీసీ జేఏసీ యువజన నాయకులు ఎండి లతీఫ్, బిరుదు పోష%శీ% తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు మారుతున్న సమాజానికి అనుగుణంగా శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-




మారుతున్న సమాజానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించినటువంటి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ శాస్త్రవేత్తల యొక్క జీవిత చరిత్రలు ఆధారంగా తీసుకొని సైన్స్ పై మక్కువ పెంచుకొని సమాజానికి ఉపయోగపడేలా తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ అన్నారు.మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపూర్ నందు నందు ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్(ఎఫ్.పి.ఎస్.టి) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఆన్లైన్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి అందులో ప్రసంగించారు .జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఆన్లైన్ పరీక్ష మేడిపూర్ పాఠశాల నందు నిర్వహించడం జరిగింది.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎఫ్.పి.ఎస్.టి జిల్లా అధ్యక్షులు ఎం నాగరాజు మాట్లాడుతూ చిన్నతనం నుండే సైన్స్ పై మక్కువ పెంచుకొని ప్రతి సైన్స్ ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొనాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు గౌడ్ మాట్లాడుతూ సైన్సును నిజజీవితానికి అనువయించుకొని చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎఫ్.పి.ఎస్.టి జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, చైతన్య,బాలయ్య,రమేష్,శివకుమార్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు తో పాటు ఆటపాటలలో ముందుండాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హై స్కూల్ వారు స్పోర్ట్స్ మీట్ 2025 ప్రైమరీ సెక్షన్ వారికి ఈరోజు స్థానిక వి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి వేడుకలను ప్రారంభోత్సవం చేశారు జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నపిల్లలు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు మరియు ఆట పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు చదువు కాకుండా ఆటపాటలలో ముందంజ ఉండాలని అన్నారు అలాగే వివిధ ఆటల ఆడితే చక్కని శరీరం ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు మరియు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ గ్లోబల్ కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి మరియు గాంధీ గ్లోబల్ శాఖ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్యారాజు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో దక్కన్ పూలే భాగ్యరెడ్డివర్మ86.వ. వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




మంగళవారం డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో విద్యాప్రదాత భాగ్యరెడ్డి వర్మ వర్ధంతిని ఘనంగా జరిపినారు అనంతరండి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా దళిత ఉద్యమానికి దారి చూపిదేశవ్యాప్తంగా దళితహక్కుల కోసం దళితుల అభివృద్ధి కోసం ఎనలేని సేవలు చేసి,అనేకపోరాటాలను చేసినటువంటి వ్యక్తి భాగ్యరెడ్డివర్మ.హైదరాబాద్ కేంద్రంగా బౌద్ధాన్ని ప్రచారం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ మేము పంచములము కాదు ఈ దేశం మూలవాసులం అని ఎలుగెత్తి చాటిన దక్కన్ పూలే భాగ్యరెడ్డి వర్మ ఉద్యమకారుడిగా హక్కుల కార్యకర్తగా రచయితగా పాత్రికేయుడుగ సంఘ సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయినటువంటి భాగ్యరెడ్డివర్మ హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలను స్థాపించి విద్య ద్వారానే దళితులు సమాజంలో గౌరవ మర్యాదలు పొందుతారు అని విద్య ద్వారానే మార్పు దళితుల్లో వస్తుందని భాగ్యరెడ్డివర్మ హైదరాబాదులో అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి నిజాం ప్రభుత్వ కాలంలో ఉర్దూ రాజభాషగా ఉన్న రోజుల్లో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తూ హైదరాబాద్ మహానగరంలో తెలుగు లో విద్యాబోధన చేయించి,దళితుల విద్యాభివృద్ధికి కృషి చేసినటువంటి గొప్ప మానవతావాది సంఘ సంస్కర్త తెలంగాణ వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ .బాల్య వివాహాలు అంటరానితనం వంటి దురాచారాలపై ఉద్యమించి గట్టి పునాదులు వేశాడు అహింస సమాజాన్ని స్థాపించి సంఘ సంస్కరణ కృషి చేశాడు మద్యపానం నిషేధము, గ్రంథాలయాలు ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాలను తనదైన ముద్ర వేశాడు భాగ్యరెడ్డివర్మ .తెలంగాణలో జోగిని, దేవదాసి, బాల్య వివాహాలు వ్యతిరేకిస్తూ అంటరానితనం వంటిదురాచారాలను రూపుమాపేందుకు ఉద్యమించాడు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారు . బ్రాహ్మణీయ వ్యవస్థపై అగ్ర కుల వ్యవస్థ పై అనేక పోరాటాలు చేసి ఆది ఆంధ్ర మహాసభను ఏర్పాటు చేసినాడు భాగ్యనగర్ పత్రిక ఏర్పాటుచేసి హైదరాబాదు నగరం లో ప్లేగు వ్యాధి సోకి ప్రజలు పిట్టల రాలిపోతుంటే యువకులతో సేవా దళ్ ఏర్పాటుచేసి ప్లేగు వ్యాధి సోకిన ప్రాంతాల్లో పని చేసినాడు భాగ్యరెడ్డివర్మ టీబి వ్యాధి సోకి మరణించినాడు భాగ్యరెడ్డి వర్మ స్ఫూర్తితో బహుజనులు అందరూ అనేక పోరాటాలు చేయాలని కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా హక్కుల సాధన కోసం పోరాడాలని అందుకు ప్రజలంతా ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవి పోచన్న డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి, మొగిలి లక్ష్మణ్ ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మాడిశెట్టి సత్యనారాయణ, కీర్తి రాజు, వెన్న మండి, మాడిశెట్టి లక్ష్మణ్, మాడిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి18, కొండమల్లేపల్లి.



పెండ్లిపాకల గ్రామానికి చెందిన కోనేరు ఆంజనేయులు అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది.ఇతను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లెపల్లి 2004 - 2005 10%ష్ట్ర% క్లాస్ స్నేహితులు అందరు కలిసి ఆర్థిక సహాయం %=ం%.46000/-రూపాయలు మరియు 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందచేయడం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు ఎలిమినేటి లచ్చయ్య,సునమోని యాదయ్య,అనిమల్ల సురేష్,అందుగుల ఏడుకొండలు,బొడ్డుపల్లి శేఖర్, రామవత్ లచ్చిరం,బొంత కొండల్,మరేపల్లి మల్లేష్,కొర్ర రాజు,వాస్కుల శ్రీరాములు,వాస్కుల యాదయ్య,కుంచం వేణు,తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులను సందర్శించిన జిల్లా ఎస్పీ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 18:



మెదక్ ఎస్పీ శ్రీ ఉదయ్ కుమార్ రెడ్డి శివంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎలక్షన్ పోలింగ్ బూతులను సందర్శించి నారు మరియు పోలింగ్కు సంబంధించిన జాగ్రత్తలు గురించి తెలిపినారు. అదేవిధంగా పోలీస్స్టేషన్ కూడా సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేసినారు.సమావేశంలో తూప్రాన్ సీఐ రంగా కృష్ణ శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మికుల సంక్షేమ అంటూ ఎన్నికల ముందు హామీ ఇచ్చి మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రజా సమస్యల పరిష్కారంపై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ జయప్రదం చేయలని ర్యాలీకార్మికుల సంక్షేమమే మా ధ్యేయం అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం మరచిపోయిందని కనీసం వారి సమస్యలు వారి వెతలు పట్టించుకునే పరిస్థితులు లేదని భారత కార్మిక సంఘాల సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జె.సీతారామయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు లు పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 20 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలోని రైటర్ బస్తి నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం వారు ప్రసంగిస్తూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయలేదని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తామని కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు లు ఏర్పాటు చేస్తామని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచుతామని ఆరోగ్య భీమా,పిఎఫ్ లు,ఇందిరమ్మ,ఇండ్లు ఇంటి స్థలాలు ఇలాంటి అనేక హామీలు ఇచ్చి కార్మికులను నట్టేట ముంచారని ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని వారు అన్నారు.సింగరేణి కే తలమాణికమైన కొత్తగూడెంలో భూగర్భ గను లే కరువయ్యే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు.ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని,పెండింగ్లో ఉన్న సీఎం పీఎఫ్ లెక్కలు తేల్చాలని వారు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ఆరు గ్యారంటీల అమల కోసం కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

# ఒకవైపు రైతుల పోరుబాట.... మరోవైపు తెలంగాణ అమరవీరుడికి ఘన నివాళి

రైతుల పోరు బాటలో భాగంగా..... మహేశ్వరం గేటు వద్ద తెలంగాణ అమరుడు సివిపురం యాదయ్యకు ఘన నివాళులర్పించిన మాజీ మంత్రులు రైతుల కొరకు పోరుబాటలో కేటీఆర్,సబితా ఇంద్రారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)

కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలలోని అమనగల్ పట్టణంలో "రైతు మహా ధర్నా"కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రం,కందుకూర్ మండల కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ గావించి,మహేశ్వరం గేటు వద్ద తెలంగాణ అమరవీరుడుసిరిపురం.యాదయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వారికి ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు..కార్యక్రమంలో రైతులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మరియు పార్టీనాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంస్థ నాయకులు ప్రింట్ మీడియా ఎలక్ట్రిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ బిజెపి పోరుబాట....పాల్గొన్న శ్రీరాములు అందెల

కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి - శ్రీరాములు అందెల
ప్రజల ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలు పట్టించుకోరా - శ్రీరాములు అందెల
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2 బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మరియు రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేషన్ లో ఉన్నటువంటి పలు కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ పోరుబాట కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టారు అందుకు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై కాలనీవాసులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న కానీ పలు కాలనీలో ఈనాటికి డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య, మంచినీటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణలోని అత్యధిక పన్నులు చెల్లించే కార్పొరేషన్ బడంగ్ పేట్ కార్పొరేషన్ మరి అలాంటి కార్పొరేషన్ ను స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శివ సాయి నగర్ కాలనీ వాసులు గత రెండు సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం కాలేదని దాని కారణం అక్కడ ఉన్నటువంటి నాలా కబ్జాకి గురి కావడం...ఆ కబ్జాదారులకు సబితా ఇంద్రారెడ్డి అండగా ఉండడం వలన నేటికీ ఆ కాలనీ సమస్యలు పరిష్కారం కావట్లేదని అన్నారు. స్వయంగా ఇరిగేషన్ ఇచ్చిన మ్యాప్ లో ఆ కబ్జాదారులు నాలాను ఆక్రమించారని స్పష్టంగా కనిపిస్తున్న ప్రభుత్వ అధికారులు ఏమీ చేయలేకపోతున్నారని అన్నారు. వెంటనే శివ సాయి నగర్ కాలనీ సమస్యను తీర్చాలని అలాగే మిగతా కాలనీలలో ఉన్నటువంటి రోడ్డు సమస్యలను, డ్రైనేజీ సమస్యలను, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శ్రీరాములు కాలనీవాసులతో కలిసి అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. అధికారులు కాలనీల సమస్యలను పట్టించుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని లేనియెడల తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడి నడికుడ యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన సాకార బ్యాంకు డైరెక్టర్లు పెత్తుల పుల్లారెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, గిరి రాజ్, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, మర్రి అంజిరెడ్డి, బెల్దే రాజు, రావుల మల్లేష్, రేసు నర్సింహారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, ఎండి నయీమ్, మంగపతి నాయక్, శీను నాయక్, మోతిలాల్, దేశపాక జగన్, నిమ్మల రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మంత్రి అశోక్, ప్రవీణ్ గౌడ్, బిట్టు, సైదులు, లక్ష్మణ్, తీగల సురేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రాంబాబు, మహిళా మోర్చా సభ్యులు నివేదిత, పద్మ, బాలమణి, అర్చన, కావ్య, అనిత, బీజేవైఎం నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, సతీష్ నంద, స్వీకృత్ రెడ్డి, క్యారగారి అరవింద్, పవన్ కుమార్, రాహుల్, భరత్ ముదిరాజ్, మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ 18 ఫిబ్రవరి:

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావవసంత సురేష్ హాజరైనారు.ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగాఉండి జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నారని, ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడవద్దని ఆమె అన్నారు.. అనంతరం అందరికీ అన్నదానము పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, మండల నాయకులు, మండల మహిళా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ శాఖ మహిళా సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జి మీద మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలి

మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

మధిర బ్రిడ్జి మీద జరిగిన యాక్సిడెంట్ వల్ల ఆ మహిళ కు రెండు కాళ్లు విరిగిపోయాయి ఆ మహిళకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని, అలాగే బ్రిడ్జి మీద మిగిలిపోయిన పనులు కూడా తొందరగా పూర్తి చేయాలని అధికారులను కోరడం జరిగింది దీనివలన బ్రిడ్జి మీద చాలా ఆక్సిడెంట్లు అవుతున్నాయి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది ఒక వారం క్రితం స్పీడ్ డ్రైవింగ్ వలన ఒక యువకుడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు నేటి తరానికి ఉపయోగపడే యువత బైకుల మీద వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా వెళ్లాలని హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని మేకల రాజా సూచించడం జరిగింది.



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున జాతర ఉత్సవాలు.

పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 18:

మెదక్ జిల్లా శివంపేట మండలం చిన్నాపూర్ గ్రామంలో శ్రీ బ్రహ్మ రాంబిక మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే జాతర ఉత్సవాలు భాగంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణా గౌడ్, చేన్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొల్లా భారతి బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు గ్రామస్తులు భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహేశ్వరం గడ్డపై.... శక్తివంతమైన నాయకురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సబితా ఇంద్రారెడ్డి ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక దొంగ చాటు వ్యవహారాలు
కేసీఆర్ ని ఫ్లెక్సీలలో చూసి తట్టుకోలేకపోతున్న మీరు కేసీఆర్ ని రా చుసుకుందామని అనడం ఆస్యాస్పదంగా ఉంది..
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



గత పదేళ్లల్లో ఎన్నడూ లేని విదంగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీని త్వరలో జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్లలో బొందపెట్టడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. మహేశ్వరం నియోజకవర్గంలో శక్తివంతమైన నాయకురాలు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని ఎదుర్కొనే దమ్ము దర్యం లేక దొంగచాటు వ్యవహారాలు చేస్తున్న అధికారులు, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గానికి మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాకను పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు,ఫ్లెక్సీలను చూసి భయపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాటిని ఎలాగైనా తొలగించాలని పథకం ప్రకారం తుక్కుగుడా మున్సిపాలిటీ అధికారులకు బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు తొలగించాలని ఆదేశాలు జారిచెశారు,ఆదేశాలు వెలువడిన వెను వెంటనే అత్యుత్సాహంతో ఉద్యోగుల ముసుగులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు..వర్కింగ్ సమయాల్లో ఆఫీసులలో ఉండి ప్రజల సమస్యలు పట్టించుకోవడం చేతకాని వీళ్ళు,అర్ధరాత్రి 2.00 గంటల సమయంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మొదలుకొని పారిశుద్ధ్య కార్మికుల వరకు అందరూ కలిసి దొంగల్లా ఇష్టానుసారంగా బ్యానర్లను చింపి,జండాలు పీకి, తోరణాలు లాగేసి చిందరవందరగా చేసి వాటన్నింటినీ మున్సిపాలిటీ వాహనంలో తీసుకెళ్లారు.. అయ్యా ఆఫీసర్లు మీరు ఎవ్వరి చేతిలో కీలుబొమ్మలుగా మారి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారో అర్థం కావడం లేదు ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు రేపు వచ్చేది మా బీఆర్ఎస్ ప్రభుత్వామే మీకు అర్థమైందనుకుంటాము..

## మొదటి ప్రాధాన్యత కొలిపాక వెంకటస్వామిని ఓటుతో గెలిపించండి


ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ కేంద్రం లో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అ ధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన సమావేశం జరిగినది. ముఖ్య అతిథులుగా బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం (యం ఎల్ సీ గా) బరిలో ఉన్న (టీ ఎస్ సి పి ఎస్ ఇ యు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామి గారికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నారని అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శీలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులుగా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ అలాగే అనేక సామాజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేయడం జరుగుతుంది, అలాంటి వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవా చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారు,బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు.ఈ సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు ఎదులాపురం బ్రాహ్మచారి, రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి గోపాల్ రజక, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ రజక,ఉపాధ్యక్షులు బొమ్మకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి గారు.


ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి18, కొండమల్లేపల్లి.




నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని కలెక్టర్ కార్యలయంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసిన స్టడి మెటీరియల్స్ చూపించారు. విద్యార్థుల కోసం రేఖా శ్రీధర్ రెడ్డి గారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకొని కలెక్టర్ గారు ప్రశంసించారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ గారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయంలో సుదర్శన హెూమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 18:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని సికింద్లపూర్ లో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం చిత్త స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రారంభంలో సుదర్శన హెూమ%శీ% నిర్వహించారు. స్వామివారికి పంచామృతలతో అభిషేకాలు,విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అడవి అంతంలో వెలిసిన ఈ పుణ్యక్షేత్రానికి పట్టణ ప్రాంతాల నుండి వేరే రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై వారి యొక్క మొక్కులు తీర్చుకుంటారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన కొలను లో భక్తులు స్నానమాచరించి ప్రత్యేక దర్శనం చేసుకుంటారు.. ఆలయ ప్రాంగణంలో ఉన్న లో కొలను చాలా ప్రత్యేకత ఉన్నది. ఇందులో ఉన్న నీటికీ చర్మవ్యాధుల నుండి విముక్తి కలిగించే శక్తి ఉందని ప్రాచీనులు నమ్మకం ఆలయానికి వచ్చే భక్తులందరూ ప్రత్యేక స్నానం ఆచరించి స్వామివారిని దర్శనం చేసుకుంటారు.

## తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కవిత కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



పెద్దగట్టు జాతర సూర్యాపేట జిల్లాకు వెళు న్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత కు చౌటుప్పల్ బస్టాండ్ వద్ద బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముటుకులోజు రాఘవ కల్వకుంట్ల కవిత కు ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్పునూరి నరసింహ, మహమ్మద్ ఫరాన్, ఇమిడి ఈశ్వర్, సిల్వర్ విజయ్ కుమార్, పన్నాల శశిధర్ రెడ్డి, గంగాదేవి శివ, ఊదారి రాకేష్, కోదూరి చరణ్, ఇమ్రాన్, శ్యామల చింటూ తదితర విద్యార్థి , యువజన నాయకులు పాల్గొన్నారు.

## రంగంపేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలి.



### జహీరాబాద్ ఏం. పి. సురేష్ శెట్కార్ కు వినతి

ప్రజాగొంతుక రామారెడ్డి ప్రతినిధి.

రంగంపేట గ్రామంలో రైల్వే స్టేషన్ ఈరోజు ఉదయం రామారెడ్డి మండల జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ మెంబర్ సురేష్ శేట్కర్ గారికి కలిసి రంగంపేటలో రైల్వే స్టేషన్ నిర్మాణం కొరకు కృషి చేయాలని కోరారు. గతంలో 2019 డిసెంబర్ నెలలో అప్పటి జిఎం గజానన్ మాల్యా గారికి స్థానిక నాయకుడు అనీఫ్ మహమ్మద్ తోపాటు గీరెడ్డి మహేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు కలిసి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి.మల్కాజ్గిరి ఎంపీగా ఉన్నపుడు వారి లెటర్ తీసుకువచ్చి ఇవ్వడం జరిగింది. రంగంపేటలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా పోసానిపేట్, గొల్లపల్లి, ఇస్రాజి వాడి, అడ్లూరు ఎల్లారెడ్డి, మర్కల్, తదితర గ్రామాల నుండి రైతులు వారు పండించినటువంటి పంటలను ఉదయం పట్టణాలకు తీసుకువెళ్లి విక్రయాలు చేసుకొని తిరుగు ప్రయాణం చేసే వీలుంటుంది. అంతేకాకుండా చదువుకునే విద్యార్థులకు సౌరకర్యంగా ఉంటుందని తెలిపారు.గీరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రంగంపేటలో రైల్వే స్టేషన్

## గ్రామాల అభివృద్దే మా లక్ష్యం..

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో అంబేద్కర్ ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేట్ వరకు డివైడర్,ఐమాక్స్ లైట్లు డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చొరవతో పెద్ద గేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేట్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు డివైడర్,ఐమాక్స్ లైట్లతో కూడుకున్న సీసీ రోడ్డుని వేయడం జరిగిందని డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రథమ లక్ష్యం అన్నారు. అడిగిన వెంటనే గ్రామ అభివృద్ధికి ఎప్పుడు వెన్నంటే ఉంటానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారని పేర్కొన్నారు.కాబట్టి సీసీ రోడ్డు విషయంలో సహకరించినందుకు మా గ్రామం తరుపున ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,దొమ్మ బాబు,కొమ్ము శ్రీనివాస్,కాకి నరహరి,తుప్పలి బాలకృష్ణ, మేకుల భీమయ్య,దొమ్మ వెంకట్, కొడుదుటి భాను,దొమ్మ రమేష్ నాగని మురళి,దొమ్మ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ను కలిసిన ఎమ్మార్పిఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



దళిత జాతి పితామహులు మంద కృష్ణ మాదిగ కు పద్మ శ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది,కలిసిన వారు చౌటుప్పల్ మండల ఎమ్మార్పిస్ అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ చౌటుప్పల్ మండల ఎమ్మార్పిఎస్ ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ కలిసి .పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవి కాలంలో మొక్కలకు నీరు అందించాలి. కలెక్టర్.

**ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.**




వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం గాంధారి మండలం పేట్ సంగం గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న మొక్కలకు కలెక్టర్ నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంలో మొక్కలకు ప్రతీ రోజూ నీళ్ళు పోయాలని, మొక్కలను సంరక్షించాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని తెలిపారు. షిగ్రిగేషన్ షేడ్ నిర్వహణ సక్రమంగా లేదని, ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ నిర్వహించాలని, వర్మి కంపోస్టు తయారు చేయాలని తెలిపారు. చెత్తను గీతలో వేయకుండా ఇతర దూర ప్రాంతంలో వేయడం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. వైకుంఠ ధామంలో మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం నర్సరీ లో మొక్కల పెంపకం ను పరిశీలించారు. ఏయే మొక్కలు పెంచుతున్నారు, అవసరం మేరకు పెంచాలని తెలిపారు. ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టు లలో విద్యార్థులచే బోర్డుపై జవాబు రాబట్టిన కలెక్టర్... పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్ష లకు సన్నద్ధత పై హెడ్ మాస్టర్, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకోవాలని, ఉదయం పూట చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సబ్జెక్టు లో వారీగా రివిజన్ చేయించాలని తెలిపారు. పదవతరగతి తర్వాత ట్రిపుల్ ఐటీ చదవాలని సూచించారు. ఆ దిశగా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. అనంతరం ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పాఠాలలోని ప్రశ్నలను అడిగి బోర్డులపై రాయించారు. విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను కలెక్టర్ రాబట్టారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని తెలిపారు. ఇష్టమైన, కష్టమైన సబ్జెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అర్థం కాని సిలబస్ ఉంటే టీచర్ లను అడిగి సమస్యను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. భజనం వండే కు ముందు బియ్యం ను సరిగా కడగాలని తెలిపారు. పాఠశాలలు మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలని ఏఈఈ నీ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారిని లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం. టైలర్ గ్రామ కమిటీ ఏకగ్రీవం

మహేశ్వరం గ్రామ టైలర్ మరియు మగ్గం వర్క్ అధ్యక్షునిగా... తాళ్ల నాగలింగం
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం గ్రామానికి చెందిన జెంట్స్ టైలర్స్ గ్రామ కమిటీ ఏకగ్రీవం ఎన్నిక చేసిన షేక్ హాజీ బాబా తెలంగాణ టైలర్స్ అండ్ మగ్గం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జిలితేదీ 18 ఫిబ్రవరి 2025 మంగళవారం రోజున ఉదయం 11గంటలకు శివగంగ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ టైలర్స్ అండ్ మగ్గం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి షేక్ హాజీ బాబా అధ్యక్షతన మహేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షునిగా తాళ్ల నాగలింగం మాస్టర్ టైలర్. ఉపాధ్యక్షునిగా పెద్దమ్మ సుధాకర్ టైలర్. రుద్ర శ్రీనివాస్ టైలర్. ప్రధాన కార్యదర్శి ఎర్ర రఘు గౌడ్ భవాని టైలర్. కార్యదర్శి ఆకుల మల్లేష్ టైలర్. కోశాధికారి ముప్పారం శ్రీనివాస్ చారి తిరుమల టైలర్. ఉప కోశాధికారి పడకంటి లక్ష్మయ్య బాలు టైలర్. సలహాదారులుగా రుద్ర పోశెట్టి . ఏలే శంకర్ దాస్ . సభ్యులుగా మహమ్మద్ ఉస్మాన్ . బాబు టైలర్. గోవర్ధన్ చారి. రుద్ర మహేష్. ఎర్ర శేఖర్. ఎర్ర రాజు. తదితరులను ఎన్నుకున్నారు నియోజకవర్గం ఇన్చార్జి షేక్ హాజీ బాబా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేసి టైలర్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ఫిబ్రవరి 21 తారీకు హైదరాబాద్ నగరంలో జరిగే తెలంగాణ టైలర్స్ అండ్ మగ్గం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి కార్యక్రమానికి గ్రామ గ్రామాల నుండి లేడీస్ టైలర్ మరియు జెంట్స్ టైలర్స్ అందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు

## ఫోక్సో చట్టం అవగాహన సదస్సుకు హాజరైన. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.




పాఠశాలలలో పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ఫోక్సో చట్టం పైన ప్రైవేట్ స్కూల్స్ కి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి పి. నాగరానీ, సీనియర్ సివిల్ జడ్జ్ అండ్ సెక్రెటరీ కామారెడ్డి గారు విచ్చేసి పొక్సో చట్టం మరియు స్కూల్లో టీచర్ యొక్క బాధ్యతలను వివరిస్తూ, స్కూల్స్ లలో ఇటువంటి సంఘటనలు ఎదురైతే రిపోర్ట్ చేయాలని బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కోర్టులలో ఫ్రెండ్లీ ప్రొసిజర్స్ ఫాలో అవడం జరుగుతుంది అని వివరించడం జరిగింది.చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ కి బ్యాడ్జెస్ ప్రధానం చేశారు. మరియు జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.విక్టర్ గారు మాట్లాడుతూ తెలంగాణలో మొదటిసారిగా ప్రొటేక్షన్ ఆఫీసర్లను మన కామారెడ్డి జిల్లాలోనే నియమించడం జరిగిందని వారు పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీ. సోనీకుట్టి జార్జ్, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్, %ఖచీ×జఱుఖీ% –తెలంగాణ, %ఝూ ఢ% కర్ణాటకశ్రీమతి ఎ. ప్రమీల జిల్లా సంక్షేమ అధికారి, %ఔణడజఔ% డిపార్ట్‌మెంట్, కామారెడ్డి జిల్లాశ్రీమతి డాక్టర్ జె. స్రవంతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, కామారెడ్డి శ్రీమతి డి.స్వర్ణలత, సభ్యురాలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కామారెడ్డి జిల్లామరియు బాల్ రక్షాభవన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యా సంస్థల కొమ్ముకాస్తున్న విద్యా శాఖ.

ఒకవైపు విద్యార్థులు బలి..మరోవైపు అమ్మాయిలపై వార్డెన్ ల దాష్టికం.విద్యా సంవత్సరం కాకముందే అడ్మిన్స్ ఎలా చేస్తారు?
మరోసారి మేధా స్కూల్ ఘటనపై మండిపడ్డ విద్యార్థి సంఘాలు.కళ్లుమూసుకున్న విద్యా శాఖ అధికారులు.!
ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు.ప్రవేట్ విద్యా సంస్థలకు,ప్రైవేట్ విద్యా సంస్థల తీరుపై మండిపడుతున్న విద్యార్థి సంఘాలు.
ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ హెచ్చరిక.ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




విద్యా సంవత్సరం కాకముందే ప్రైవేట్ పాఠశాలలో అడ్మిన్స్ ఎలా చేస్తారని మండిపడుతున్నారు ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్...మరో రెండు నెలల్లో విద్యా సంవత్సరం పూర్తి కానున్న సందర్భంగా నియోజకవర్గంలో చాలామంది ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న అడ్మిన్స్ పై మీడియా ద్వారా ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,,,వార్షిక పరీక్షలు ఇంకా పూర్తి కాకముందే ప్రవేట్ విద్యా సంస్థలలో అడ్మిన్స్ ఎలా అనుమతి ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదంతా విద్యా శాఖ నిర్లక్ష్యం వల్లనే కాదా అంటూ మండిపడ్డారు..ప్రవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా మారుస్తున్నటువంటి పరిస్థితి కనిపిస్తా ఉన్నదని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తికాక ముందే వచ్చే విద్యా సంవత్సర ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రైవేట్ విద్యా సంస్థలకు మద్దతు కల్పిస్తున్నారా అని అటు విద్యా శాఖ పై ఇటు ప్రభుత్వం పై మండిపడ్డారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో నాడు విద్యార్థులు ఎన్నో ఆత్మహత్యలకు గురవుతున్నా గానీ నేటికి ఈ అధికారి కూడా స్పందించిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే గత సెప్టెంబర్ నెలలో పట్టణంలోని మేధా స్కూల్ ల్లో బాలికలపై హాస్టల్ లో వార్డెన్ గా పనిచేయడానికి వచ్చిన 18 ఏండ్ల యువకుడు బాలికలపై అసభ్య ప్రవర్తన ఘటన విషయంలో విద్యా శాఖ అధికారులు ఎందుకు స్పందించలేదో అర్థం కావడం లేదని అన్నారు.యాజమాన్యం ఒత్తిడి వల్ల సంబంధిత అధికారులు స్పందించలేదా? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..ఇదంతా విద్యా శాఖ అధికారులకు తెలిసిన ఎందుకు పట్టించుకోలేదో అంటున్నారు.ఇంకోవైపు ప్రభుత్వం ఆ కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సంబంధిత శాఖ అధికారులు సమాధానం చెప్పాలని అని ఆకాష్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యార్థి సంస్థలపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోదా.? ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని (ఏఐఎస్ఎఫ్) అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.లేనియెడలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ యువ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆవుల రాజిరెడ్డి

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 18:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన పిఎన్జి యువసేన సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సరిగారి హరికృష్ణ జన్మదినం సందర్భంగా నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సరిగారి హరికృష్ణను శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, రాజా గౌడ్, మల్లేష్ యాదవ్, వజ్జ నాగేష్, లస్కర్ ఆంజనేయులు, మురళి, బలవంత్ రెడ్డి,అనిల్, షేక్ అలీ,సత్తి, దొడ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళా యాత్రకు బయలుదేరిన శివ స్వాములు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ 18:




మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో హరిహర మల్లికార్జున స్వామి దేవాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ జ్యోతి ఇరుముడి కట్టుకొని కుంభమేళా యాత్రకు శివ స్వాములు బయలుదేరారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిరోజు మల్లికార్జున స్వామిని నిత్యం పూజలు చేస్తూ జ్యోతిరుముడి కట్టుకొని కుంభమేళా యాత్రకు బయలుదేరినారు. ఈ కార్యక్రమంలో శివస్వాముల తో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మేరమా యాడి పూజా కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి18, కొండమల్లేపల్లి.

మండల కేంద్రంలోని మల్లెల గట్టుపై ఉన్న బంజారా భవన్ దగ్గర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలూ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ఆధ్వర్యంలో దండి మేరమ్మ యాడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, 26 గ్రామపంచాయతీల బంజారా పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొని ఈ పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి**




రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలోని 860 హాబిటేషన్స్ ఉండగా, 17 హాబిటేషన్సలో త్రాగునీటి సమస్య ఉందని, ఆయా గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలపై అధికారులు స్పందించి రేజాయిన్డర్ జారీ చేయాలని తెలిపారు. బోర్ వెల్స్ లను మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ కు సంబంధించి రోజువారీ రిపోర్టులు సమర్పించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటిపారుదల శాఖ సిఈ రవి, మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి పంటకు నీరు లేక కన్నీరు పెట్టుకున్న రైతు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మంగళవారం నాడు ఉదయం 10:00 గంటలకు. బోయిన ముత్యాలు యాదవ్ అధ్యక్షతనచౌటుప్పల్ మండలం దామెర గ్రామం బాలాజీ ఫంక్షన్ హాల్ లో కరపత్రాలు పంచడం జరిగినది అక్కడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులు గ్రామాల్లో వేసిన వరి పంట ఎండలకు ఎండిపోతున్నది ఈ మధ్య చాలా బోర్లు వేసాము కానీ చుక్క నీరు కూడా రావడం లేదు అని కన్నీరు పెట్టారు. వేసిన పంట జీవాలకు మేపుతున్నము అని వాపోయారు.గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఒక్క తాటిపైకి వచ్చారుగ్రామలలో తక్షణమే కమిటీ వేసుకొని తదుపరి జరగబోయే కార్యక్రమానికి సిద్ధంగా ఉంటాము అని అన్నారు ప్రభుత్వాన్ని శాంతియుతంగా ఒప్పించి సాగు నీళ్ళని సాధించాలి అన్నారు ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా మన్నె నరసింహారెడ్డి, ,మల్లేపల్లి పర్మ్మఖ్ రెడ్డి,మన్నె చిత్ర సేనా రెడ్డి, దోనోరు జైపాల్ రెడ్డి,చేకూరి ఈద్దయ్య ,గట్టు వెంకట్టేశ్,గుండేబోయిన సత్యనారాయణ,జాల నరసింహ, నారెడ్డి అంజిరెడ్డి,మదిరెడ్డి గోవర్దన్ రెడ్డి,మరియు సమితి సభ్యులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కొంతమ్ అనంత రెడ్డి మాజీ సర్పంచ్ గోపి సుధాకర్,మెట్టు సుదర్శన్ రెడ్డి,మరగోని అశోక్ గౌడ్,మరియు గ్రామ రైతులు, ప్రతినిదులు పాల్గొన్నారు.

# నర్రగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక

ఎన్నుకున్న ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన
భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి,నర్రగిరి ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో (ఆర్.ఆర్.గౌడు)




ఫిబ్రవరి 16న జూబ్లీహిల్స్ లోని రావి నారాయణరెడ్డి హాలులో జరిగిన జిల్లా నాలుగవ మహాసభల్లో, నర్రగిరి రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శంషాబాద్ మండల సిపిఐ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు.భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ:శంషాబాద్ లేబర్ అడ్డా వద్ద కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.శంషాబాద్ లేబర్ అడ్డపై ఐదు రూపాయల భోజనం ఏర్పాటుకు పని చేస్తానని ప్రకటించారు.కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తానని, కార్మికుల చట్టాలను అమలుపరిచే విధంగా పోరాటం చేస్తానని, కార్మికులందరికీ ఇన్సూరెన్స్ కార్డులు ఇప్పించే విధంగా పనిచేస్తానని చెప్పారు.కార్మికులకు సాయం, సహకారాలు అందించే విధంగా ఎల్లప్పుడూ సేవ చేస్తానని స్పష్టం చేశారు.తనను ఈ పదవికి ఎన్నుకున్న ఏఐటీయూసీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన...జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష

**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**



నిర్దేశిత పనులను మండలాల్లో ప్రతి అధికారి సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ఓదెల మండలం కొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనూర్, నాంసాని పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పోత్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ సహకార సంఘం, ఓదెల మండల కేంద్రంలోని కేజీబీవీ ,ఎంపిడిఓ , తహసిల్దార్ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ తర్వాత జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని అన్నారు. వైద్యశాఖ పరిధిలో చేపట్టే ప్రతి కార్యక్రమం పై ఆశా లకు సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఎక్స్ రే తీయించాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ మహిళలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో పోషక లోపంతో ఉన్న విద్యార్థులను మానిటర్ చేస్తూ వారి ఎదుగుదలకు కృషి చేయాలని, ఆర్.బి.ఎస్.కే ద్వారా పరీక్షల నిర్వహించి ఆసుపత్రికి రిఫర్ అయిన పిల్లల ఆరోగ్య పరిస్థితు లను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు.పాఠశాలల తనీఖీలలో కొలనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంజూరు చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.నాంసానిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వరద నీరు నిలవకుండా ముందు ప్లాట్ఫారం నిర్మించాలని, పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డయాస్ నిర్మాణం, ఇతర మరమత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఓదెల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రెండు అదనపు తరగతి గదులు, అవసరమైన టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఓదెల ఎంపీడీవో కార్యాలయంలో త్రాగునీటి సరఫరా అధికారులతో కలెక్టర్ సమీక్షించి రాబోయే వేసవి కాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, పోత్కపల్లి వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైతే ఇండెంట్ పెట్టి జిల్లా నుంచి తెచ్చుకోవాలని, రైతులకు యూరియా గురించి ఎటువంటి ఇబ్బంది రాకుండా చూడాలని, ఈ- పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ సునీత,ఎంపీడీవో తిరుపతి, ఎంఈఓ రమేష్, ఏ ఈ పి ఆర్ జగదీష్, మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సంజనేష్ కుమార్ , ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 20 న విద్యుత్ సౌదా మహాధర్నా ను విజయవంతం చేయాలి

టీవీ ఏసి జేఏసీ ఆర్టిజన్స్ జిల్లా కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 18) సూర్యాపేట:




హైదరాబాద్ లో ఈనెల 20వ తారీఖున విద్యుత్ సంస్థలో పనిచేసే ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని కోరుతూ టీవీ ఏసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే విద్యుత్ సౌదా మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీవీ ఏసి జేఏసీ సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం ఒక ప్రకటనలో మంగళవారం కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సబ్ స్టేషన్ డ్యూటీ చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు ఒక్కరే డ్యూటీలో ఉండాలి మిగతా వారందరూ ప్రతి ఒక్కరు విద్యుత్ సౌధా చేరుకోవాలి. మిగతా కార్మికులు కార్యాలయంలో లో చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు సెలవు పెట్టి ఆర్టిజన్ల సమస్యలు పరిష్కంచుకునే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.. ఏదేదో కారణాలు చెప్పి తప్పించుకోవద్దు దయచేసి అలా చేస్తే మనకు న్యాయం జరగదు ప్రతీ కార్మికుడు హైదరాబాద్ విద్యుత్ సౌధా ధర్నాలో కూర్చుంటేనే మనకు 100% న్యాయం జరుగుతుందని తెలిపారు. టీవీ ఏసి జెఎసి పిలుపుమేరకు గత నెలలో రిలే నిరాహార దీక్షలు, ఈ నెలలో బస్సు యాత్రలు చేపట్టామని ఆయన ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన లేదని విద్యుత్ సౌదా ముట్టడితోనైనా ప్రభుత్వం ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

**ప్రజా గొంతుక ఎలిగేడు**



కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించుకోవడం కోసం మంగళవారం ఎలిగేడు మండలంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయన స్వగృహంలో ఎలిగేడు జూలపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశ నిర్దేశం చేశాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో పాటు పట్టబద్రులకు అండగా ఉంటుందని విస్తృత ప్రచారం చేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు వెంకటేష్ గౌడ్ రియాజ్ బూర్ల సత్యం పరుశరాములు గౌడ్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు కొండ తిరుపతి గౌడ్ గోపు లక్ష్మారెడ్డి లకు పాటు జూలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# విద్యుత్ ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని కోరుతూ

టివి ఏసీ జెఏసి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న ఛలో విద్యుత్ సౌదా ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి టివి ఏసి జెఏసి జిల్లా కన్వీనర్ కొండ నకులుడు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 18) సూర్యాపేట:




రాష్ట్రంలో 23 వేల మంది విద్యుత్ సంస్థలో ఆర్టిజన్లుగా విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను కన్వర్షన్ చేయాలని కోరుతూ టీవీఏసీ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఫిబ్రవరి 20న ఛలో విద్యుత్ సౌదా ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టివి ఏసీ జెఏసి జిల్లా కన్వీనర్ కొండ నకులుడు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఐటిఐ చేసిన ఆర్టిజన్స్ కు జేఎల్ఎం, జెపిఎ ఇవ్వాలని, డిగ్రీ పీజీ అర్హత ఉన్న వారికి జూనియర్ అసిస్టెంట్ గా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్లొమా ఉన్నవారికి సబ్ ఇంజనీర్ పోస్ట్ ఇవ్వాలని, టెన్త్ ఇంటర్ విద్యార్హత ఉన్న ఆర్టిజన్లకు ఆఫీస్ సబార్డినేట్ అవకాశం కల్పించాలని చదువు లేని వారికి తగిన ఉద్యోగం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టివి ఏసీ జెఏసి పిలుపు మేరకు గత నెలలో ఐదు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేశామని, ఈ నెలలో బస్సు యాత్ర కూడా చేపట్టిన ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం బాధాకరమని తక్షణమే ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన కామారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు. ముజిబ్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.



బి ఆర్ ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని ఈరోజు ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో గల తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దిన్ ఇట్టి కార్యక్రమంలో మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు

# షాద్ నగర్‌లో గోల్డ్ స్కీం, చిట్టీల పేరుతో భారీ మోసం నిందితుడి అరెస్టు

సుమారు కోటి రూపాయల టోకరిపోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుడి వద్ద గోల్డ్ స్కీం బుక్స్, సెల్‌ఫోన్ స్వాధీనం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింపు మోసానికి పాల్పడ్డ నిందితుడు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




షాద్ నగర్‌లో గోల్డ్ స్కీం, చిట్టీల పేరుతో భారీ మోసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల అంకిత్ జువెలరీ యజమాని అవుసుల నరేష్ అనే వ్యక్తి లక్ష్మీనరసింహ గోల్డ్ షాప్ పేరిట ఈ మోసాన్ని నిర్వహించేవాడు.అవుసుల నరేష్, స్థానికంగా ఉన్న బంగారం షాప్‌లను చూపిస్తూ "గోల్డ్ స్కీం" "చిట్టీలు" పేరిట ప్రజలను నమ్మబలికాడు.నెలకు రూ,1000 చొప్పున 20 నెలలు,చెల్లించాల్సిందిగా చెప్పి బంగారం వస్తువులను అందజేస్తానని హామీ ఇచ్చాడు.అలాగే, 8 తులాల బంగారం కోసం ముందుగానే డబ్బులు,తీసుకునేవాడు.మోసపోయిన బాధితులు, డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా నిందితుడు రూ. 1 కోటి వరకు దండుకొని,పరారయ్యాడు.బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుతేదీ: 02-09-2024 %-% మోసపోయిన బాధితుడు కావలి ప్రభాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు.తేదీ17 ఏప్రిల్ 2025 %-% టెక్నికల్ ఎవిడెన్స్ ఆధారంగా పోలీసులు నిందితుడిని ట్రాప్ చేసి అరెస్టు చేశారూ.ఈ కేసును చేదించడంలో శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డీసిపి రామ్ కుమార్, షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగింది.విచారణ అధికారి: వెంకటేశ్వర్లు (డిఐ క్రైమ్)డిఎస్ఐ: శివారెడ్డి, మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, రఫీపోలీసుల బృందం మోసపూరిత వ్యవహారాన్ని ఛేదించి నిందితుడి వద్ద గోల్డ్ స్కీం బుక్స్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసును విజయవంతంగా పరిష్కరించిన పోలీసు అధికారులకు అభినందనలు రివార్డులు అందజేశారు. గోల్డ్ స్కీం, చిట్టీల వంటి ప్రలోభాలకు లోనవకుండా జాగ్రత్త,వహించాలి,ఏదైనా,అనుమానాస్పదమైన లావాదేవీల గురించి పోలీసులకు సమాచారం అందించాలి.నియమితంగా ఆర్థిక లావాదేవీలను,పరిశీలించుకోవాలిఇలాంటి మోసాలకు పాల్పడే ??భద్ర వ్యాపారుల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

# శ్రీనివాస్ యాదవ్ కు ఘన స్వాగతం పలికిన యాదవ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

సూర్యపేట దూరజ్ పల్లి పెద్దగట్టు జాతరకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెళ్తున్నా తరుణంలో చౌటుప్పల్ లో అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం నాయకులు వారిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకటేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి మార్గం నర్సింహా యాదవ్, ఉపాధ్యక్షులు గజ్జి పాండు యాదవ్ నాయకులు మార్గం వెంకటేష్ యాదవ్,పాక రమేష్ యాదవ్,గాడుదుల లింగస్వామి యాదవ్, సాయికృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి

## భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (పాపన్నపేట ఫిబ్రవరి 18)





మంగళ వారం పాపన్న పేట మండలం లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు ముం దుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్ సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి. ఉమ్మడి జిల్లా గిరిజన శాఖ సంక్షేమ అధికారి. శరత్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి


రానున్న వేసవికాలములో జిల్లాలో త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉమ్మడి నిజామాబాదు జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఏ. శరత్ అన్నారు. మంగళవారం జిల్లాకు చేరుకున్న ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి పలు అంశాలపై ముఖ్యంగా త్రాగునీటి పైచర్చించారు. వచ్చే వేసవి కాలంలో గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, అవసరమైన పక్షంలో అద్దె బోర్ల నుండి నీటిని సరఫరా చేయాలని సూచించారు.





# హుజూర్ నగర్ కోడాడ నియోజకవర్గాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రులకు ఎమ్మెల్యేకు ఆర్ అండ్ బీ డీ ఈ కి ఫిర్యాదు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్




సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కోదాడ నియోజకవర్గాల్లో లింకురోడ్లు ఏర్పాటు చేయించవలసిందిగా దొంతిరెడ్డి వెంకట రెడ్డి మంగళవారం రోడ్డు భవనాల శాఖ డి ఈ కి మరియు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ మల్లన్ననగర్ లింగగిరి మేజర్ ప్రక్క నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వరకు 2.50 కీ.మీ,(రోడ్డు పూర్తయింది),ఆదర్శనగర్ దక్షిణభాగం గణపవరం కాల్వ ప్రక్క నుండి బిక్యాతండ వరకు 5 కీ.మీ బిక్యాతండ నుండి గణపవరం వరకు 5.కీ.మీ(రోడ్డు పూర్తయింది) గణపవరం నుండి కూచిపూడి వరకు - 3 కి.మీ రోడ్లు వలన కూచిపూడి వయా అన్నారం మీదుగా బలుసుపాడు మీదుగా జగ్గయ్యపేట లింకు ఏర్పడుతుందనీ హుజూర్ నగర్ నుండి జగ్గయ్యపేట కు 8 కిలోమీటర్ల రోడ్లు విస్తీర్ణం రోడ్లు విస్తీర్ణం జరిగితే ప్రజలకు జగ్గయ్య పేట వెళ్ళుటకు మార్గం దగ్గరవుతుందని ఎగుమతిలో దిగుమతులకు హుజూర్ నగర్ ప్రజలకు నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు అందుతాయన్నారు హుజూర్నగర్ టు సూర్యాపేట హుజూర్ నగర్ కీత వీరయ్య మిల్లు ప్రక్క నుండి బూరుగ్గడ్డ మాచవరం వరకు 3.6 కిలోమీటర్లుబూరుగ్గడ్డ మాచవరం నుండి బేతవోలుకు - 4 కి.మీ.బేతవోలు నుండి తమ్మారెడ్డిగూడెం వరకు 4 కిలోమీటర్ రోడ్డు మరియు బిర్జ్ తిమ్మారెడ్డిగూడెం నుండి చీదెళ్ళ వరకు- 4 కి.మీ. చీదెళ్ళ నుండి సూర్యాపేట వరకు సుమారు24 కి.మీ (రోడ్డు పూర్తయింది) మిగిలిన 15.6 కిలోమీటర్లు రోడ్లు పూర్తయితే హుజూర్నగర్ నుండి సూర్యాపేటకు లింకు రోడ్లు ఏర్పడి జిల్లా హుజూర్నగర్ ప్రజలకు దగ్గర అవుతుందన్నారుపొనుగోడు నుండి దాసారం వరకుపొనుగోడు నుండి ఫత్తేపురం వరకు 6 కి.మీఫత్తేపురం నుండి కల్లూరు వరకు - 3 కి.మీఈ రోడ్ల వలన ముకుందాపురం నుండి దాసారం వరకు లింకు రోడ్డు ఏర్పడుతుంది.బ్రిడ్జ లునాగార్జున సాగర్ ఎడమకాల్వపై తిమ్మారెడ్డిగూడెం వద్ద,జాన్ పహాడ్ మేజర్ కాల్వపైన ఫత్తేపురం వద్ద,బూరుగ్గడ్డ మాసారం చిన్న చెర్వుపైన, పెద్ద చెర్వు క్రింద బ్రిడ్జ్ లు ఏర్పాటు చేస్తే లింకు రోడ్లలను కలిపితే ప్రజలకు హుజూర్నగర్ నియోజకవర్గానికి రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది

# విజయవంతంగా ముగిసిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరం...

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



ఈ కార్యక్రమానికి.... రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి మహేశ్వరం మండల అధ్యక్షులు.రాజు గొల్లూరి పాల్గొన్నారు సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరం నేడు ముగియనున్న సందర్భంగా....ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి యువజన కాంగ్రెస్ నాయకులకు దిషా నిర్దేశం చేసిన ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ చల్లా వంశీ చందర్ రెడ్డి , టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , ఏఐసిసి మెంబర్ డాక్టర్ కోట నీలిమ మరియు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ,ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయి ముదిరాజ్ గారు మరియు బడంగ్ పేట మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ...ముఖ్య అతిథిగా.... విచ్చేసినటువంటి నాయకులకు ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ నాయకులు...ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ...గత రెండు రోజులుగా శిక్షణ శిభిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ... యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు,గత రెండు రోజులుగా శిక్షణ శిభిరంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్రింద స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులకు వివరించాలని తెలిపారు...అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, యువజన కాంగ్రెస్ నాయకులంతా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారిద్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు... ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తమ తమ జిల్లాల్లో నియోజకవర్గాల్లో క్రమ శిక్షణతో మెదులుకోవాలని సూచించారు...

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న జె.డి ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న జెడి ఫౌండేషన్ భద్రాచలం పక్కన ఉన్న,బూర్గంపాడు లోని బర్ల సుజాత అనే ఒంటరి మహిళ కి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి భరోసా లో భాగంగా కిరాణా దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ షాప్ ని జేడీ ఫౌండేషన్ భద్రాచలం కో.ఆర్డినేటర్ హన్సి, సభ్యులు కడాలి నాగరాజు,యూసుఫ్ మియా, వేమూరి పవన్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుజాత జేడీ ఫౌండేషన్ కి,జేడీ లక్ష్మీనారాయణ కి ధన్యవాదాలు తెలిపారు.



# రావయ్యా రాజయ్యా..!

మాజీ సీఎం కేసీఆర్‌తో రాజా వరప్రసాద్ మర్యాదపూర్వక భేటీ

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ ఉద్యమ కాలంలో “జై తెలంగాణ...! జై జై తెలంగాణ..!” అంటూ నినదించిన తెలంగాణ ఉద్యమ పులిబిడ్డ, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర తెలంగాణ సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా రాజా వరప్రసాద్ రెండు చేతులు జోడించి కేసీఆర్‌కు నమస్కారం పెట్టగా, కేసీఆర్ ఎంతో ఆప్యాయంగా “రావయ్యా రాజయ్యా!” అంటూ పలకరించి భుజంపై చేయి వేశారు.రాజా వరప్రసాద్ మాట్లాడుతూ “తెలంగాణ కోసం పోరాడిన కేసీఆర్ గారు నమ్మిన సిద్ధాంతాలను, ఉద్యమ స్ఫూర్తిని మరువలేము. ఆయన నాయకత్వంలోనే తెలంగాణ సాధ్యం అయింది.“కేసీఆర్ వంటి వాగ్దాటి కలిగిన నాయకుడి స్ఫూర్తితోనే నేను రాజకీయాల్లో వాగ్దాటిని అలవాటు చేసుకున్నాను.” తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం ఉద్యమించిన కేసీఆర్ గారిని మర్యాదపూర్వకంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశాను.”ఈ భేటీ సందర్భంగా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి తదితర అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. “జై తెలంగాణ...! జై జై తెలంగాణ..!” అంటూ ఉద్యమ నినాదాలను మరోసారి గుర్తుచేసుకుంటూ, ఈ సందర్భంగా కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో ముఖ్యనాయకులు సమావేశం.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మెదక్ జిల్లా కేంద్రంలో ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యావంతుడైన నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిందన్నారు. విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఒక బూత్ 25 మంది పట్టభద్రులకు ఒక ఇన్చార్జిని నియమించడం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 52, వేల మందికి ఉద్యోగాలు కల్పించడం కాకుండా మరో 72, వేల మందికి ప్రమోషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగింది.ఇలాంటి పరిస్థితుల్లో నరేందర్ రెడ్డిని గెలుపించుకోవాల్సిన బాధ్యత పట్టభద్రులపైనే ఉందని గుర్తు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు విషయంలో పట్టభద్రులు ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు,హఫీజ్ , ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, మండల అధ్యక్షులు పవారి శేఖర్, లింగం, వెంకటరమణ, సురేందర్ గౌడ్, క్రిష్ణ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మల్లేష్ గౌడ్, మధు సుధాన్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## కార్మికులసమస్యలపై

# ఎక్సైజ్ శాఖమంత్రిజూపల్లి కృష్ణారావును కలిసిన...

## ఐ ఎన్ టి యు సి (327) యూనియన్,నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ

గద్వాల. తెలంగాణరాష్ట్రఎలక్ట్రిసిటీఎంప్లాయిస్,యూనియన్,అనుబంధసంఘమైన(ఇండియన్,నేషనల్,ట్రేడ్,యూనియన్,కాంగ్రెస్327)లోనెలకొన్నకార్మికులసమస్యలపై యూనియన్ తరపున సంఘంనాయకులు,హైదరాబాదులోని రవీంద్ర భారతినందు,మంత్రికార్యాలయంలోఎక్సైజ్ శాఖమంత్రిజూపల్లి.కృష్ణారావునికలిసి,వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం యూనియన్ తరపున 2025 నూతన సంవత్సరండైరీని,సంఘం నాయకుల చేతుల మీదుగా మంత్రి జూపల్లి కృష్ణారావుకుఅందజేయడం జరిగింది.విద్యుత్,సంస్థలోఉన్నటువంటికార్మికులసమస్యలపైముఖ్యంగా(ఆర్టిజన్)సమస్యలపైవారికి విన్నవించడం జరిగింది. పైవిషయంపైసానుకూలంగాస్పందించినమంత్రికృష్ణారావు,రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో మాట్లాడి మీసమస్యలపరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు,వారు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో327 యూనియన్ సెక్రెటరీ జనరల్ఈశ్రీధర్,గద్వాల డివిజన్ సెక్రెటరీ సంధ్య అశోక్,తదితరులుపాల్గొన్నారు.



# ఆగని మట్టి తవ్వకాలు,

# మితిమీరిపోతున్న ఇసుక మాఫియా

ప్రజా గొంతుక న్యూస్/హుజూర్ నగర్హుజూర్ నగర్ నియోజకర్గంలో ఇసుక, మట్టి,అక్రమ రవాణా ఇష్టారాజ్యంగా సాగుతోంది. కొందరు అధికార పార్టీ నాయకులకు అక్రమ సంపాదన కు మట్టి,ఇసుక మార్గమైంది. హుజూర్ నగర్ మండలం లోని వేములూరి వాగు పరివాహక ప్రాంతంలోని శ్రీనివాస పురం, లింగగిరి, సర్వారం గ్రామాలలో ఇసుక తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని సీసీ రోడ్ల నిర్మాణం కోసమని బూటకపు మాటలు చెప్పుకుంటూ ప్రైవేటు వెంచర్లకు, నిర్మాణాలకు ఇతరులకు తరలిస్తూ డంపింగ్ చేసి మరీ అమ్మకాలు చేస్తూ ఇసుక మాఫియా లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము దోచుకుంటున్నారు. వేములూరి వాగు నుండి సుమారు సంవత్సర కాలంగా ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. ట్రాక్టర్లులోకి దిగని ప్రాంతంలోకి ఎడ్లబళ్ళు, ఆటోలను దించి వాటి ద్వారా ఇసుకను నిల్వ చేసి రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా అమ్మకాలు జరిపి ఇసుకాసురులు వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. బైపాస్ రోడ్ లకు మట్టి పేరుతో రామస్వామి గట్టు వద్ద, ఎర్రగట్టు శివారు లలో భారీ కందకాలు పెడుతూ భారీ ట్రిప్పర్లతో నూతన వెంచర్లకు మరియు నూతన రైస్ మిల్ నిర్మాణాలకు అమ్మకాలు చేస్తూ ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారు ఇంత జరుగుతున్నా ఇసుక అక్రమ రవాణాపై, మట్టి మాఫియా పై మొక్కుబడిగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# కెసిఆర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపు మేరకు 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు,అపార భగీరదుడు,తెలంగాణ రాష్టాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన సంక్షేమ సాధకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత మన ప్రియతమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ పుట్టినరోజు సందర్బంగా స్వయం కృషి మహిళా వృద్ధాశ్రమంలో వయోవృద్దులకు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బజ్జూరి రవి,మంద సతీష్,పోలేపాక భాస్కర్,ఎండీ అలీ,ఎండీ అజర్,నరేష్, 39వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రె చేరాలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న జె.డి ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న జెడి ఫౌండేషన్ భద్రాచలం పక్కన ఉన్న,బూర్గంపాడు లోని బర్ల సుజాత అనే ఒంటరి మహిళ కి జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి భరోసా లో భాగంగా కిరాణా దుకాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ షాప్ ని జేడీ ఫౌండేషన్ భద్రాచలం కో.ఆర్డినేటర్ హన్సి, సభ్యులు కడాలి నాగరాజు,యూసుఫ్ మియా, వేమూరి పవన్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుజాత జేడీ ఫౌండేషన్ కి,జేడీ లక్ష్మీనారాయణ కి ధన్యవాదాలు తెలిపారు.



# ఉన్మాది ఉదిత్ రాజ్ ను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి.

## :-కొల్లాపూర్ బీఎస్పీ అధ్యక్షులు బొల్లి కురుమయ్య.

ప్రజా గొంతుక న్యూస్ చిన్నంబావి ప్రతినిధి ఫిబ్రవరి 18:- చిన్నంబావి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి కుమారి మాయావతిని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉన్మాది ఉదిత్ రాజ్, ని తక్షణమే అరెస్టు చేయాలని %దీ్రా% కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య, అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా భారతదేశ బహుజన సమాజానికి బెహెన్జీ, ఓ ధైర్యం ఉదిత్ రాజ్, లాంటి ఉన్మాదులను కాంగ్రెస్, బిజెపి, లు పనిగట్టుకొని పెంచి పోషిస్తున్నాయనీ ఈ దేశంలోని అణగారిన వర్గాల మనో ధైర్యం మాయావతి, కాంగ్రెస్ నాయకత్వం ఆదేశాల మేరకే బెహెన్జీ, పై ఉదిత్ రాజ్, సంఘ విద్రోహ వ్యాఖ్యలు బాబాసాహెబ్ అంబేద్కర్ పై బహుజనవాదం పై తరచుగా ఇలాంటి ఉన్మాద చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే బహుజన్ సమాజ్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం ఒక్కటే మార్గం ఈ దేశంలోని మనువాద పార్టీలు, మాయావతి,ని విధానపరంగా, సిద్ధాంతపరంగా ఎదుర్కొనే దమ్ము లేక చాటుగా చిన్నా చితకా నాయకులచే విధ్వంసకర వ్యాఖ్యలు చేయిస్తున్నాయి. త ద్వారా ఈ దేశంలోని బహుజన సమాజం యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనే భయంకరమైన కుట్రలు దశలవారీగా జరుగుతున్నాయి, అందులో భాగంగానే ఇటీవల పార్లమెంటులో అమిత్ షా, అంబేద్కర్, పై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలే రుజువు. ఉదిత్ రాజ్ అనే కాంగ్రెస్ నాయకుడు నిన్న ఒక ప్రెస్ మీట్ లో బహిరంగంగా బెహెజీ కుమారి మాయావతి,ని చంపుతామని చేసిన విధ్వంసకర వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆ ఉన్మాదిని తక్షణమే అరెస్టు చేయాలని, చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల దేశవ్యాప్తంగా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.




# ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసులతో సమానం

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి18 (ప్రజాగొంతుక): హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ ఫేస్ 1 %ఉ% 2 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మెరకు యువ నాయకులు నిమ్మల దాత్రినాథ్ గౌడ్ స్వంత నిధులు రూ. 4 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ దాత్రి నాథ్ గౌడ్ తన స్వంత నిధులతో 4 లక్షలు వెచ్చించి 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని,ఈ సందర్భంగా దాత్రి నాథ్ గౌడ్ ను ని ఎమ్మెల్యే గణ్హాది ప్రత్యేకంగా అభినందించారు. సమాజ హితం ప్రతి ఒక్కరు ఎంతో కొంత దాతృత్వం చేయాలని, సమాజ హితం పాటుపడాలని %ఞూజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు, కాలనీ లలో నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో తోడ్పడుతాయి అని , ఒక సీసీ కెమెరా 100 మంది పోలిసుల తో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో కేస్ ల పరిష్కారం సులువు అవుతుంది అని, నేర శోధన ,నేర నివారణ కు ఎంతో తోడ్పడతాయి అని ,కావున అన్ని కాలనీ వాసులు ముందుకు వచ్చి తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాణిక్యం, జనప్రియ నగర్ ఫేస్ 1 ప్రెసిడెంట్ జయసూర్య, .మల్లికార్జున్, సుధాకర్, దాసు ,ప్రవీణ్, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# చర్ల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దారు కి వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ. దేవయ్య పటేల్ ఆదేశాల మేరకు చర్ల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు విస్స నాగభూషణం అధ్వర్యంలో చర్ల తాసిల్దార్ కి వినతిపత్రం తెలంగాణలో మున్నూరు కాపులు 2014 సర్వే ప్రకారం జనాభా 28 లక్షలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన కుల గణన సర్వేలో మున్నూరుకాపులు కేవలం 13 లక్షల మంది మాత్రమే ఉన్నట్టు లెక్కలో చూపించారు అని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రి సర్వే చేసి మున్నూరు కాపు కులస్తులకు న్యాయం చేయాలని చర్ల మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండెపూడి భాస్కరరావు.పటేల్ వెంకటేశ్వరావు తాండవ రాయుడు.పంజా రాజు కాకర్ల సత్యేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజీ పనులకు పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి18 (ప్రజాగొంతుక): కొండాపూర్ డివిజన్ పరిధిలోని ఓయూ ప్రొఫెసర్స్ కాలనీలో రూ.75.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ ,జలమండలి అధికారులతో కలిసి పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా %ఞూజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ రోజు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని గాంధీ అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని %ఞూజ% చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, అదేవిధంగాసంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏసి చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు %ణ+వీ% శరత్ రెడ్డి, మేనేజర్ సందీప్ మరియు నాయకులు ఉట్ల కృష్ణ,తిరుపతి రెడ్డి, ఉట్ల దశరథ్, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, రమేష్ పటేల్, రజినీకాంత్, తిరుపతి యాదవ్, కరీం, అక్షయ్, కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లిన గ్రామీణ వైద్యులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు చౌటుప్పల మండల విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ మరియు గ్రామీణ వైద్యులు సభకు తరలివెళ్ళినారు జరిగింది. ఈ యొక్క సభకు రాష్ట్ర నలుమూలల నుండి భారీ సంఖ్యలో గ్రామీణ వైద్యులు రావడం జరిగింది. వారి యొక్క సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కూడా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఎమ్మెల్సీ కోదండరామ్ రావడం జరిగింది. గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలను గ్రామీణ వైద్యుల ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలను అన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తప్పకుండా (ఆర్ఎంపీ) గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలకు పరిష్కారం కనుగొంటుందని తొందరలోనే మంచివార్త గ్రామీణ వైద్యులు వింటారని వారు అన్నారు. ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ గ్రామీణ విద్య యొక్క సమస్యలన్నిటిని కూడా కులకుశంగా ప్రభుత్వానికి అన్ని విషయాలు సభ ద్వారా విన్నవించడం జరిగింది. గ్రామీణ వైద్యుని యొక్క సమస్య తొందరగా పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల యొక్క వ్యవస్థ చాలా పెద్దదని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తొందరగా వారి యొక్క సమస్యలు పరిష్కరించి గ్రామీణ వైద్యులకు అండగా నిలబడి ఒక బ్రతుకు భరోసాలు కల్పించాలని వారు కోరారు కార్యక్రమంలో చౌటుప్పల్ విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు గత సుధాకర్ ఉపాధ్యక్షులు మైలారం రాజు ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య గౌరవాధ్యక్షులు గంగాపురంసత్యనారాయణ నిమ్మల యాదగిరి సాతిరి శ్రీధర్ నరసింహ సుదర్శన్ రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఏపూరి సోమన్నను కలిసిన బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 18: ప్రజా బహుజన యుద్ధ నౌక ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న గారిని కలిసి మెదక్ జిల్లా బహుజన సన్నాహక సమావేశం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట మండల్ బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, మరియు మలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య బిజిఆర్ అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి పెద్ద నరసన్న, గుర్రాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రవణ్ కుమార్ ముదిరాజ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి18 (ప్రజాగొంతుక): హాఫీజ్పేట్ డివిజన్ గంగారంకి చెందిన శ్రవణ్ కుమార్ ముదిరాజ్ తన జన్మదినం సందర్భంగా మంగళవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ శ్రవణ్ కుమార్ ను శాలవతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్పేట్ డివిజన్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ పాల్గొని, శ్రవణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## పోలీసుల తనిఖీలు

### 10 వాహనాలు సీజ్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 18:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు, మరియు సరియైన పత్రాలు లేని 10 వాహనాలను తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. రోడ్డుమీదిగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ వాహన తనిఖీల్లో శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి.

### యువజన విభాగం నాయకులు ఇమ్మడి హరీష్ రెడ్డి

ప్రజా గొంతుక హైదరాబాద్రెడ్డి వర్గం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం నాయకులు కోరారు. రెడ్డి జాగృతి ఆద్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మార్చి 11న జరిగే మార్చ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన విభాగం నాయకులు ఇమ్మడి హరీష్ రెడ్డి మాట్లాడుతూ... కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా వరంగల్ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు మాధవ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ శాఖల అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు సూచించారు .అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన...

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్ ఎస్. కె. సిద్ధప్ప.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.జోగులాంబగద్వాలజిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్ కె సిద్ధప్ప మంగళవారం ప్రభుత్వఆసుపత్రిలోఏర్పాటు చేయబడినకంటి వైద్యశిబిరాన్నిఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ,ఈ కంటి వైద్య శిబిరం17.ఫిబ్రవరి 2025 నుండి 15.మార్చి 2025వరకునిర్వహిస్తున్నామని అన్నారు. ఈకంటివైద్యశిబిరంలో,అన్నిప్రభుత్వపాఠశాలల్లో,హాస్టల్లోచదువుతున్న,(5)ధవతరగతినుండి(10)దవ,తరగతివిద్యార్థులకువక్రీభవనలోపాలనుగుర్తించడం,కంటిలోనిదృష్టిలోపాలనుగుర్తించి,తదుపరిరాష్ట్రఅధికారులఆదేశానుసారం,వీరికి,కంటిఅద్దాలనుఇవ్వడంజరుగుతుందనిఆయనతెలియజేశారు.ప్రతిరోజుఈకంటిశిబిరంలో (100) మందిస్కూల్ విద్యార్థులకు కంటికి సంబంధించినపరీక్షలుచేస్తారనిడాక్టర్సిద్ధప్పతెలిపారు. జోగులాంబగద్వాలజిల్లాలో2188మందివిద్యార్థులలోవక్రీభవనలోపాలు,కంటికిసంబంధించినదృష్టిలోపాలుగుర్తించడంజరిగిందని,వీరికందరికీ15మార్చి 2025 లోపు మళ్లీ ఒకసారిస్క్రీనింగ్,చేస్తారని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో రమేష్ చంద్ర(డి సి ఎచ్ ఎస్ ), ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ తన్వీర్ రిజ్వానా,డాక్టర్. ప్రసూనరాణి,కే.మధుసూదన్,రెడ్డి,డాక్టర్.కార్తిక(అసోసియేట్ప్రొఫెసర్) డాక్టర్. ప్రతిమలింగ ( సీనియర్ రెసిడెంట్), డాక్టర్, జయరాజ్ (అర్ బిఎస్,కేనోడల్ఆఫీసర్ )ప్రవీణ్( అప్తాలమిక్ అసిస్టెంట్ ), అర్ బి ఎస్ కేప్రోగ్రాంవైద్యాధికారులు ఫార్మసిస్టులు,తదితరులు పాల్గొన్నారు.




## మడికొండ ఆధ్వర్యంలో క్రీడా పరికరాలు అందివ్వడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలోని జడ్ పీ ఉన్నత పాఠశాలలో ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ ఆధ్వర్యంలో క్రీడా పరికరములు అందివ్వడం జరిగింది క్రికెట్ వాలీబాల్ సంబంధించిన ఆట వస్తువులను మరియు విద్యార్థినీ విద్యార్థులకు చదువులకు అవసరమయ్యే డిక్షనరీలు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేసారు లయన్స్ క్లబ్ ఆఫ్ మడికొండ అధ్యక్షులు ఎలుగం శ్రీధర్ మరియు మాజీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ ప్రో మాధురి సారీ సెంటర్ కాజీపేట గారు, ఉపాధ్యక్షులు ఎన్ అమర్ నాథ్ మరియు సీనియర్ లయన్స్ క్లబ్ నెంబర్ బెలిదే కిషన్ గారు పూర్వ విద్యార్థులు ఎక్స్ ఎంపీపీ యాదగిరి సోమ అమర్ నాథ్ శ్రీపతి అశోక్ ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు క్రీడా పరికరంల తోపాటు పుస్తకాలు అందజేశారు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృదం తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సామాజికవేత్త....


### ఆపద అంటే అండగా నేనున్నా అంటున్న పోతుల రాములు యాదవ్....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో సామాజిక సేవా నాయకుడు పోతుల రాములు యాదవ్ మరో కుటుంబానికి అందంగా నిలిచారు. పోచన్నపేట గ్రామానికి చెందిన గడ్డోజు బ్రహ్మచారి మరణించారన్న విషయం తెలుసుకొన్న వారు ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందించి అండగా నిలిచి మరోసారి సేవా హృదయం చాటుకున్నారు .ఈ కార్యక్రమంలో బుడిగే రామచంద్రం, కొక్కలకొండ బాబు ,వస్పరి నరసిహులు , భాస్కర్ ,గంధాల సిద్దులు ,దర్మాజీ రాజు సిద్దులు , వెంకటేష్ యాదదిరి, ఉప్పలయ్యా, విష్ణు మల్లేష్ ,శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.





## ఐకేపీ స్త్రీశక్తి వసతుల కొరకు కలెక్టర్ కు వినతి పత్రం...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య స్త్రీ శక్తి కార్యాలయం నందు మండలంలోని మహిళా సంఘ సభ్యులతో సమావేశం లు జరుగుతూ ఉంటాయి మహిళలకు సంబంధించిన సంఘాలు, గ్రామ సంఘాలు ,మండల సమైక్య కార్యకలాపాలు నిర్వహిస్తాం కార్యాలయంలో నీటి వసతి లేదు మరుగుదొడ్డి ఒకటే ఉన్నందున మహిళలు సమావేశం కు వచ్చినప్పుడు మరియు కార్యాలయంలో పనిచేసే మహిళా సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారు, కావున కార్యాలయానికి మరుగుదొడ్డి మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఏపీఎం వినతి పత్రం అందజేశారు.



## సిద్ధులగుట్ట చరిత్ర వైభవం కరపత్ర ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలంలోనిపూజ్యశ్రీ సిద్ధాశ్రమం సుధానంద స్వామి, దేవస్థాన ప్రధానార్చకులు ఓం నమఃశివాయ,ఎంఆర్ఓ ప్రకాష్ రావ్, సీఐ ఎమ్ అబ్బయ్య, ఆలయ ఈవో చిందం వంశీ, ఎంపీడీవో మల్లికార్జున్, ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి మరియు స్వాములు, చరిత్ర పరిశోధకులు, రచయితలు, దేవాదాయ శాఖ అధికారులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధుల సమక్షంలో మోహనకృష్ణ భార్గవ రచించి ప్రచురించిన విశ్లేషణాత్మక పరిశోధన వ్యాస సంకలనం కొడవటూరు సిద్ధులగుట్ట (సిద్ధాద్రి) క్షేత్ర చరిత్ర, వైభవం, మహాత్మ్యం, కరపత్రాలను ఆవిష్కరించారు.ఇట్టి కరపత్రాలను సిద్ధేశ్వర స్వామికి సమర్పించిన అనంతరం మోహనకృష్ణ మాట్లాడుతూ,పర్యాటక కేంద్రానికి కావలసిన భౌగోళిక వనరులు, ఆధ్యాత్మిక క్షేత్రానికి కావలసిన వాతావరణం అన్నిటిని కలిగివున్నప్పటికీ పట్టణానికి దూరం కావడం మరియు సిద్ధులగుట్ట చరిత్ర అనేక శాసనాలను, ప్రాచీన ఆధారాలను, ఆనవాళ్లను, నిర్మాణాలను కోల్పోవడం, మౌఖికంగా గానీ, రచనల ద్వారా గానీ ప్రజల్లోకి చేరలేకపోవడం వల్ల అభివృద్ధికి దూరమైందన్నారు. అందులో భాగంగా తనవంతు కృషి సుధీర్ఘకాల పరిశోధన "సిద్ధులగుట్ట క్షేత్ర చరిత్ర, వైభవం, మహాత్మ్యం" కరపత్ర రూపంలో అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రముఖ్ కొత్తపల్లి రాజయ్య, జనగామ నగర ప్రముఖ్ డా అంబటి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, సాంస్కృతిక విభాగ్ మాదాసు రాజేశ్వర్ భార్గవ, చక్రాల పోచన్న, కవి నక్క సురేష్, అర్చకులు సదాశివ, డా ఝాన్సీ, రూప చైతన్య తదితరులు పాల్గొన్నారు..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు...

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అవధూత రాజమల్లయ్య సరోజన దంపతుల కుమారుడు సురేష్ భవాని రిసెప్షన్ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, బచ్చన్నపేట మండలప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్,మండల కార్యదర్శి దాచేపల్లి రాజయ్య, కూరాకుల రవి, సిద్దులగుట్ట డైరెక్టర్లు పెనువెల్లి వెంకన్న, రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షుడు గంధ మల్ల కృష్ణయ్య,పట్టణ కోశాధికారి మినలాపురం సిద్ధులు, గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్,యాదగిరి, ఎస్టీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ కూరాకుల సుభాష్, అవధూత శ్రీనివాస్, తమ్ముడి మహేందర్ తుర్కపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలి



ప్రజా గొంతుక /హైదరాబాద్మత్తు పదార్థాలు - అనర్థాలు , పుస్తకాల అధ్యయనం లాభాలు, మత్తు పదార్థాలు, గురువులపై గౌరవం తదితర అంశాలపై అవగాహన పాల్గొన్న ఏం ఎన్ ఎస్ జిల్లా నాయకులు చక్కెర్ల నిలకంఠం విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలని సైకాలజీ మోటివేటర్ అచ్చుత్ రాజ్ అన్నారు మేడ్చల్ జిల్లా అల్వాల్ సుభాష్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు - అనర్థాలు , పుస్తకాల అధ్యయనం లాభాలు, క్రమశిక్షణ , గురువులపై గౌరవం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలని,పుస్తకాలు మనల్ని జ్ఞానం వైపు నడిపిస్తాయని,విద్యార్థి దశలోనే చాలా మంది అబ్బాయిలు మత్తుపానియాలకు బానిసలు అవుతున్నారు అలా కావద్దని, తల్లిదండ్రులతో ప్రేమగా ఉండి వారి ప్రేమను పొందాలని, పాఠశాలలో విద్యార్థులు టీచర్లకు రెస్పెక్ట్ ఇవ్వాలని,టీచర్ చెప్పిన జ్ఞానాన్ని విద్యార్థులు తమ మెదడు పదిల పరుచుకోవాలి అని సూచించారు .అలాగే సైకాలజీ స్టోరీస్ తో విధ్యార్థులు పలు విషయాలపై చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో మూడ నమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్) నాయకులు నీలకంఠం ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కు రియల్ హీరో రేవంత్ రెడ్డే....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంనా తండ్రి నాకే కాదు తెలంగాణకే హీరో అని కెటిఆర్ మాట్లాడిన వాక్యాలు ఖండిస్తూ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు కెసిఆర్ హీరో అని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని కానీ తెలంగాణకు అసలైన హీరో సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ తన పదేళ్ల పాలనలో చేయలేని అనేక పనులు, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అయ్యాక ఏడది కాలంలోనే చేసి చూపించారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కులగణన చేసి కులాల లెక్కలు తేల్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ది అని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, నిరుద్యోగులకు 55వేల ఉద్యోగాలు, ఆరోగ్యశ్రీ కింద పది లక్షలు,ప్రజాభవన్ పెట్టి ప్రజావాణి కింద ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కారం చేస్తున్నారన్నారు. ఇంకా అనేక పథకాలు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అందుకే తెలంగాణ రియల్ హీరో రేవంత్ రెడ్డి అని చెప్పారు.

# కులగణన నమోదు కార్యక్రమంలో అందరూ పాల్గొనండి

## మరో అవకాశం ఇచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం..

## ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఫిబ్రవరి 16 కుల గణన సర్వేలో పాల్గొని వివరాలను నమోదు చేసుకుంటు ప్రభుత్వమిచ్చిన ఈయొక్కఅవకాశాన్ని ప్రతి ఒక్క బీసీ సభ్యులు సద్వినియోగ పరచుకొని విజయ వంతం చేయాలని జిల్లాకాంగ్రెస్ పార్టీ ఓబిసి వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 16 నుంచి 28వతేది. వరకు కులగణన వివరాల నమోదుకు ప్రభుత్వం మరొక అవకాశం ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో బిసిలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాల కోసం టోల్ ఫ్రీ. నెంబర్ 040-21111111సంప్రదించాలని తెలిపారు. ఈ పోన్ నెంబర్కు సంబంధించిన ఏన్యూమరేటర్లు వారి వారి ఇంటికి వచ్చి సర్వే వివరాలను నమోదు చేసుకుంటారని తెలిపారు. గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో 3లక్షల. 56వేల323వందల మంది కుటుంబాలుపాల్గొనలేక పోయినారని వారి కోసం ప్రభుత్వం మరొకసారి అవకాశాన్ని కల్పించిందని, ఈయొక్క అవకాశాన్ని బిసిలు సద్వినియోగ పరచుకొని నమోదు వివరాలను అందజేయాలని కోరారు. బీసీ కుటుంబ సర్వే వివరాల కోసం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కూడా నమోదు చేసుకోవచ్చని చెరుకూరి శ్రీనివాస్ తెలిపారు.